



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 175 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | గురువారం | 6 | మార్చి | 2025 | పేజీలు : 12 | వెల : 2/-


# పవన్ జోలికి వస్తే వదిలిపెట్టం

## మాజీ సీఎం జగన్‌పై యువనేత లోకేశ్ ఫైర్



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి జగన్ పై యువ మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను కించపరిచేలా మాట్లాడితే సహించే పరిస్థితి లేదని హెచ్చరించారు. అహంకారానికి ఫ్యాంటు షర్టు వేస్తే అచ్చు జగన్మోహరెడ్డిలా ఉంటారని వ్యాఖ్యానించిన జగన్.. ప్రతిపక్ష నేత హోదా కోసం తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. పులివెందుల ఎమ్మెల్యేగా జగన్ అసెంబ్లీకి రావొచ్చుని, ప్రజల సమస్యలు తెలుసుకోవచ్చన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు గెలవడంతో జగన్ కు భయం పట్టుకుందని అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను కించపరిచేలా మాజీ సీఎం జగన్ వ్యాఖ్యలు చేయడం కూటమి నేతలకు ఆగ్రహం తెప్పించింది. జగన్ తీరును

మిగతా 2

## నాగబాబుకు లైన్ క్లియర్.. వర్మకూ చాన్స్..?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలోని ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలపై ఉత్కంఠ కొనసాగుతోంది. నామినేషన్ల ప్రక్రియ మొదలు కావడంతో ఆశావహులు తమ ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. మొత్తం ఐదు ఖాళీలకు జనసేన నుంచి ఒకరికి చాన్స్ దక్కుతోంది. ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబుకు ఎమ్మెల్సీగా ఖరారు చేస్తూ అధిష్ఠానం ప్రకటన చేసింది. ఇక మిగిలిన నాలుగు స్థానాలకు ఎవరిని అభ్యర్థులుగా ఎంపిక చేస్తారనేది ఉత్కంఠ రేపుతోంది. ముఖ్యంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కోసం పిఠాపురం ఎమ్మెల్యే టికెట్ ను త్యాగం చేసిన టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే వర్మ భవితవ్యంపైనే ఎక్కువ

మిగతా 2

## రోజాతో ఆడేసుకుంటారా?



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్** ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమంలో మాజీ మంత్రి రోజాపై వచ్చిన అవినీతి ఆరోపణలపై విచారణ జరిపించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయాన్ని రాష్ట్ర యువజన క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్వయంగా ప్రకటించారు. రూ. 119 కోట్ల రూపాయల అవినీతి ఆరోపణలపై విచారణ చేపట్టి 45 రోజుల్లోగా నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించినట్లు

మిగతా 2

## విజయసాయిరెడ్డికి హైకోర్టు షాక్ !

### కుమార్తె నేహా రెడ్డిపై హైకోర్టు సీరియస్!




**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్:** మాజీ ఎంపీ విజయసాయిరెడ్డికి హైకోర్టు షాకిచ్చింది. విశాఖ బీచ్ రోడ్డులో వైఎస్ఆర్ కుమార్తె నేహా రెడ్డి కంపెనీ నిర్మించిన కట్టడాలపై విచారించిన హైకోర్టు.. అక్రమ కట్టడాల తొలగింపునకు అయిన ఖర్చు మొత్తం వసూలు చేయాలని ఆదేశించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విజయసాయిరెడ్డికి చెందిన అక్రమ ఆస్తులపై ప్రభుత్వం కఠిన వైఖరి ప్రదర్శిస్తోందని చెబుతున్నారు. ఇందులో భాగంగా ఆయన కుమార్తె నేహారెడ్డికి చెందిన కంపెనీ పేరిట ఉన్న విలువైన భూముల్లో ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలు ఉన్నాయంటూ చర్యలకు రంగం సిద్ధం చేస్తోందంటున్నారు. మరోవైపు

మిగతా 2

## గురుశిష్యుల మధ్య యుద్ధం మొదలు?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఏపీ సీఎం చంద్రబాబు మధ్య లొల్లి మొదలైంది. ఇరు రాష్ట్రాల మధ్య నీటివనరుల పంపకం నేతల మధ్య అగ్గిరాజేస్తున్నట్లు కనిపిస్తోంది. ఏపీ సీఎం చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణంపై తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేయడమే కాకుండా కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేయడంపై చంద్రబాబు అసంతృప్తితోపాటు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ సర్కారు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మిస్తామంటే తాము వద్దన్నామా? అంటూ ప్రశ్నించారు? దీంతో ఇద్దరు నేతల మధ్య గ్యాప్ పెరుగుతుందనే టాక్ వినిపిస్తోంది. ఏపీ సీఎం చంద్రబాబు అంటే తనకు ఎంతో గౌరవమంటూనే తన రాష్ట్ర ప్రయోజనాల కోసం ఆయనతో వివాదానికి రెడీ

మిగతా 2



**కూటమి ప్రభుత్వంలో అర్హులందరికీ సొంత ఇల్లు కల్పనే మా లక్ష్యం**

3



# అస్సలు తగ్గేదేలే !

### తగ్గినట్టే తగ్గి.. కూటమి దూకుడు !

### పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘనవిజయం

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి.. 9 నెలలు అయింది. తొలి నాళ్లలో వైసీపీ నాయకులపై కత్తికట్టి నట్టు కేసులు నమోదయ్యాయి. సుమారు 4 నెలల పాటు.. ఈ హవా కొనసాగింది. అంతే కాదు.. ఎక్కడికక్కడ వైసీపీ నాయకు లను కూడా కట్టడి చేశారు.దీంతో వైసీపీ నాయ కులు బయటకు రావాలంటేనే భయ పడిన పరిస్థితి ఉంది. ఇక, ఆ తర్వాత.. కోర్టుల నుంచి కొంత అభ్యంతరం వ్యక్తమైంది. ఎలాంటి ముందస్తు నోటీసులు లేకుండానే అరెస్టు చేస్తున్నారని.. అరెస్టు చేసిన వారిని ఎక్కడికి తరలిస్తున్నారని కూడా ప్రశ్నించింది. దీంతో గత మూడు మాసాలుగా రాష్ట్రంలో అరెస్టులు, కేసుల పరంపర తగ్గిందనే చెప్పాలి. దీంతో వైసీపీ దూకుడు పెరిగింది. వైసీపీ నాయకులు కూటమి సర్కారుపై విమర్శలు చేయడం ప్రారంభించారు. అంతేకాదు.. తిరిగి మళ్లీ వైసీపీ పుంజుకుంటోందన్న

మిగతా 2

## చంద్రబాబు అంటేనే మోసం, దగా, వంచన



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్:** చంద్రబాబు అంటేనే అబద్ధం.. మోసం.. దగా.. వంచన అని.. ఇచ్చిన హామీలు ఏవీ అమలు చేయడని వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి విమర్శించారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన

మిగతా 2

## బీజేపీలోకి విజయసాయిరెడ్డి



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** వైసీపీలో నంబర్ టూ గా వ్యవహరిస్తూ పార్టీ పునాదుల నుంచి పనిచేసిన విజయసాయిరెడ్డి అంటే కేరాఫ్ వైసీపీ అనే ఎవరైనా అంటారు. అంతలా అనుబంధం పార్టీతో ఉంది. అంతే కాదు వైఎస్సార్ కుటుంబంతో మూడు తరాల బంధం ఉంది. వైసీపీకి ఆయన ఒక పిల్లర్

మిగతా 2

## అమెరికాలో కాల్పుల కలకలం

### తెలంగాణ యువకుడి దుర్మరణం!



**వాషింగ్టన్ :** అమెరికాలో కాల్పుల ఘటనలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా విస్కాన్సిన్‌లోని మిల్వాకీలో ఓ గుర్తు తెలియని వ్యక్తి జరిపిన కాల్పుల్లో హైదరాబాద్ విద్యార్థి ప్రాణాలు కోల్పోయాడు

మిగతా 2

## పన్నుకు 'పన్ను'.. ట్రంప్ ట్రేడ్ వార్ !




**వాషింగ్టన్ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొదలుపెట్టిన ట్రేడ్ వార్.. ఎంతవరకు వెళ్తుందో ఎవరూ చెప్పలేకపోతున్నారు.. కెనడా, యూరప్, చైనా మీదుగా భారత్ నూ తాకే ఈ ట్రేడ్ వార్ ఇప్పట్లో సద్దుమణిగేలా లేదు. ఉక్రెయిన్-రష్యా,

మిగతా 2

## చంద్రబాబు వల్లే విజయం


### టీచర్ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించిన గాదె శ్రీనివాసులు నాయుడు ముఖ్యమంత్రి చంద్రబాబుని ఆయన నివాసం అయిన ఉండవల్లి లో కలిసి ధన్యవాదాలు తెలిపారు. తన విజయానికి సహకరించిన ముఖ్యమంత్రికి, కూటమికి ధన్యవాదాలు అని ఆయన చెప్పారు. చంద్రబాబు సైతం మంచి మెజారిటీతో గెలిచిన గాదెను అభినందించారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఉపాధ్యాయులు అంటే ప్రభుత్వానికి ఎంతో గౌరవం అని ఆయన అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడానికి మంత్రి నారా లోకేష్ ఎన్నో విధాలుగా కృషి చేస్తున్నారని చంద్రబాబు చెప్పారు. ఇక ప్రభుత్వం ఏదైనా విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటే కనుక ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి వారి సూచనలు సలహాలతో మాత్రమే తీసుకుంటుందని బాబు చెప్పడం విశేషం. అంతే కాదు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక

మిగతా 2

## ఈ ఓట్లు వైసీపీవి కావా...కూటమి పట్ల వ్యతిరేకత ఉందా ?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చి దాదాపుగా పది నెలలు అవుతోంది. ఈ ప్రభుత్వం మీద ప్రజలలో వ్యతిరేకత ఉందని పదే పదే వైసీపీ అధినాయకత్వం అంటూ వస్తోంది. నిజంగా కనుక వ్యతిరేకత ఉంటే ఎక్కడో ఒకచోట ప్రతిబింబించాలి కదా అన్నది చర్చగా ఉంది. తాజాగా చూస్తే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగితే కనీ వినీ ఎరుగని తీరులో టీడీపీ అభ్యర్థులకు మెజారిటీలు దక్కాయి. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఈ స్థాయిలో మెజారిటీలు వస్తాయా అని అంతా ఆశ్చర్యపోయేలా ఈ ఆధిక్యతలు ఉన్నాయని అంటున్నారు. ఇదిలా ఉంటే పట్టభద్రుల ఎన్నికలు జరిగినవి ఉమ్మడి కృష్ణా గుంటూరు, ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పరిధిలో. ఇక్కడ చూస్తే మొత్తం అసెంబ్లీ సీట్లు 61 ఉన్నాయి. అంటే ఏపీ అసెంబ్లీలో అధికారానికి దగ్గర చేసే అత్యంత కీలక నంబర్ అన్న మాట. పైగా ఈ జిల్లాలు రాజకీయంగా చైతన్యవంతమైనవి. ఇక్కడ మార్పు వస్తే మొత్తం ఏపీలోనే అది కనిపిస్తుంది. 2024 మేలో ఎన్నికలు జరిగినపుడు ఈ జిల్లాలు కూటమి పార్టీలకు ఓటెత్తాయి. ఇక అధికారంలోకి

మిగతా 2

# ఎడిటర్ వాయిస్

## ప్రజలకు నిరాశ

టిడిపి కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో శుక్రవారం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్ ప్రజల ఆశలు ఆకాంక్షలపై నీళ్లుచల్లింది. అభివృద్ధి, సంక్షేమం తమకు రెండు కళ్లని సర్కారు పేర్కొనగా బడ్జెట్ కేటాయింపులు అందుకు తగ్గట్టు లేవు. రాష్ట్ర చరిత్రలో రూ.3.22 లక్షల కోట్ల బాహుబలి బడ్జెట్ అని ఆకాశమే హద్దుగా ప్రచారం చేసినా సూపర్ సిక్స్, పోలవరం, అమరావతి సహా ముఖ్యమైన పథకాలు, కార్యక్రమాలన్నీ విదిలింపులు, విస్మరణకు లోనయ్యాయి. కార్పొరేట్ సంస్కరణలకు మాత్రం పెద్దపీట వేశారు. కూటమి వచ్చింది లగాయతు 'స్వర్ణాంధ్ర విజన్-2047' ను భుజానికెత్తుకుంది. మోడీ ప్రభుత్వ వికసిత భారత్‌కు ఇది నకలు. బిజెపి ప్రవచించే 'వికాసం' అదానీ, అంబానీలకేనన్నది బహిరంగ రహస్యం. అదే బాటన నడుస్తామని కంకణం కట్టుకున్న చంద్రబాబు ప్రభుత్వంలో లాభపడేది కార్పొరేట్లేనని బడ్జెట్‌ను చూస్తే అర్థమవుతుంది. 'విజన్' సాధనకు ఎంచుకున్న పి-4 తో సహా విధానాలన్నీ ప్రైవేటు, కార్పొరేట్ల మేలు కోసమేనని పంటల ధరల స్థిరీకరణ నిధి రూ.300 కోట్లు మాత్రమే కేటాయించి, వయబిలిటీ గ్యాప్ ఫండ్‌కు బడ్జెట్‌లో ప్రభుత్వం 2 వేల కోట్లు ప్రతిపాదించడంతోనే తెలిసిపోతుంది. బడ్జెట్‌లో ప్రభుత్వం వేసిన ఆదాయ, వ్యయాల అంచనాలు గాలిలో మేడలు కడుతున్నాయి. 2023-24లో వాస్తవ వ్యయం 2.53 లక్షల కోట్లు. 2024-25లో 2.94 లక్షల కోట్ల బడ్జెట్ వేసి 2.74 లక్షల కోట్లకు సవరించారు. సుమారు 20 వేల కోట్లకు ఖర్చు కుదించారు. ఇప్పుడేమో ఏకంగా 3.22 లక్షల కోట్లుగా చూపించారు. గత కొన్నేళ్లల్లో ప్రతిపాదించిన మేరకు ఏనాడూ పూర్తిగా ఖర్చు చేసిన ఉదంతాల్లేవు. అలాంటప్పుడు భారీ అంకెలు కాగితాలకే. వచ్చే ఆదాయంపై వేసిన అంచనాలూ నేల విడిచి సాము చేసినట్టున్నాయి. నిరుడు వచ్చిన మొత్తం ఆదాయం 2.53 లక్షల కోట్లు కాగా ప్రస్తుత ఏడాది 2.94 లక్షల కోట్లు వస్తాయని తొలుత ఎస్టిమేట్ చేసి 2.74 లక్షల కోట్లకు సవరించారు. వచ్చే సంవత్సరం 3.22 లక్షల కోట్లు లభిస్తాయంటున్నారు. పెంచిన 48 వేల కోట్లూ ఎక్కడి నుంచి తెస్తారు? పన్ను ఆదాయం, పన్నేతర ఆదాయం భారీగా పెంచారు. ఆ విధంగా ఆదాయం పెరగాలంటే ప్రజలపై పన్నులు బాదాలి, ప్రభుత్వ ఆస్తులు అమ్మాలి.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటి పేజీ తరువాయి)

### అమెరికాలో కాల్పుల కలకలం

హైదరాబాద్‌కు చెందిన 27 ఏళ్ల ప్రవీణ్ మాస్టర్స్ విద్యనభ్యసిస్తూ అక్కడే పార్ట్‌టైమ్ ఉద్యోగం చేస్తున్నాడు.

ప్రవీణ్ పై కాల్పులు

రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలానికి చెందిన రాఘవులు, రమాదేవి దంపతుల కుమారుడు ప్రవీణ్, మిల్వాకీలోని ఒక విశ్వవిద్యాలయంలో మాస్టర్స్ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. చదువుకు సంబంధించిన ఖర్చులను తట్టుకునేందుకు స్థానికంగా ఉన్న స్టార్ హోటల్‌లో పార్ట్‌టైమ్ ఉద్యోగం చేస్తున్నాడు. అక్కడి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రవీణ్ బసచేసిన ప్రాంతానికి సమీపంలోని బీచ్‌లో గుర్తు తెలియని వ్యక్తులు అతనిపై కాల్పులు జరిపారు. తీవ్రంగా గాయపడిన ప్రవీణ్ అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. ఆసుపత్రికి తరలించేలోపే ఆయన మరణించినట్లు సమాచారం.

### పన్నుకు 'పన్ను'.. ట్రంప్ ట్రేడ్ వార్ !

ఇజ్రాయెల్-హమాస్ మధ్య జరుగుతున్న యుద్ధం కంటే ఈ ట్రేడ్ వార్ ముమ్ముందు మరింత చర్చనీయంగా మారే అవకాశమూ లేకపోలేదు. అయితే, అమెరికా మొదలుపెట్టిన వాణిజ్య యుద్ధాన్ని దీటుగా ఎదుర్కొనేదెవరు..? చివరివరకు పోరాడేది ఎవరు..? కెనడాలో నాయకత్వ మార్పు జరుగుతోంది.. యూరప్ దేశాలు ఎంతవరకు నిలుస్తాయో తెలియదు.. ఈ నేపథ్యంలో అమెరికాను ఢీ కొట్టేది డ్రాగన్ దేశం చైనానే అని చెప్పక తప్పదు. తమ దేశ దిగుమతులపై 20 శాతం సుంకాలు విధిస్తూ ట్రంప్ తీసుకున్న నిర్ణయంపై చైనా స్పందించింది.

### చంద్రబాబు వల్లే విజయం

పాఠశాలలలో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇచ్చామని చంద్రబాబు గుర్తు చేశారు. అదే విధంగా రాష్ట్రంలో నాణ్యమైన విద్యాబోధన కోసం ఏ రకమైన చర్యలు తీసుకోవాలో అన్నీ తీసుకుంటున్నామని బాబు చెప్పారు. ఇక ముఖ్యమంత్రిని కలసిన సందర్భంగా గాదె ఎంతో ఆప్యాయంగా వ్యవహరించడం విశేషం. చంద్రబాబుతో మీ వల్లనే గెలిచాను అని చెప్పడమూ విశేషం. నిజానికి చూస్తే కూటమి మద్దతు సిట్టింగ్ ఎమ్మెల్సీ అయిన పాకలపాటి రఘువర్మకు ఇచ్చింది. ఆయన విజయం కోసమే టీడీపీ జనసేన కృషి చేశాయి. కానీ గాదె మాత్రం తనకు కూటమి సహకారం లభించింది అని చెప్పడం గమనార్హం. ఆయన చంద్రబాబుకు ఈ విషయంలో ధన్యవాదాలు చెప్పడమూ విశేషం. అయితే కూటమిలో ఒక పార్టీ అయిన బీజేపీ గాదె విజయానికి కృషి చేసింది. దాంతో గాదె వెంట బీజేపీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ కూడా సీఎం ఇంటికి వచ్చారు. అదే విధంగా పీఆర్‌టీయు రాష్ట్ర అధ్యక్షులు మిట్టా కృష్ణయ్య, ఏపీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్ బాలజీ, ఆప్టా రాష్ట్ర అధ్యక్షులు ఏజీఎస్ గణపతి రావు, ఎస్టీయు విశాఖ జిల్లాకార్యదర్శి ఇ.పైడి రాజు, ఏపీటీఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎస్.సదాశివరావు, ఏపీటీఎఫ్ 1938 రాష్ట్ర సీపీఎస్ కన్వీనర్ గుజ్జల తిరుపాల్, గుంటూరు జిల్లా పీఆర్‌టీయు అధ్యక్షులు జీవీఎస్ రామకృష్ణ, రిటైర్డ్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.కాశీ విశ్వేశ్వరరావు, తదితరులు సీఎం ని కలసిన వారిలో ఉన్నారు.

### ఈ ఓట్లు వైసీపీవి కావా !

వచ్చిన ఈ పది నెలల కాలంలోనూ కూటమి ప్రభుత్వం పట్ల జనంలో పెద్దగా వ్యతిరేకత ఏదీ లేదని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు రుజువు చేశాయని అంటున్నారు. కుప్పలు తెప్పలుగా ఓట్లు టీడీపీ అభ్యర్థులు ఇద్దరికీ పడ్డాయని చెబుతున్నారు. దీంతో కూటమికి మరింతగా కీలక నిర్ణయాలు తీసుకునేందుకు వీలు కలిగింది అని అంటున్నారు. అంతే కాదు అభివృద్ధి వైపు సాగుతున్న కూటమి ప్రభుత్వ ఆలోచనలకు ఊతమిచ్చినట్లుగా ఉందని అంటున్నారు. పట్టభద్రులు అంటే విద్యావంతులు, సమాజం గురించి పూర్తి ఆలోచన కలిగిన వారుగా ఉంటారు. ఈ రోజుల్లో పల్లె పట్నం తేడా లేకుండా కనీస విద్యార్హత డిగ్రీ ఉన్న వారే ఎక్కువ. అలాంటపుడు ఈ ఎన్నికల ఫలితాలు మొత్తంగా ప్రతిఫలించినట్లే అని అంటున్నారు. నిరుద్యోగ భృతి చెల్లించలేదని యువత ఆగ్రహంగా ఉందని విపక్షాలు అంటున్నాయి. వైసీపీ ఇదే విషయం మీద పాయింట్ అవుట్ చేస్తోంది. కానీ నిరుద్యోగులు అయిన యువత కూడా జై కొట్టకపోతే టీడీపీకి ఇంతటి మెజారిటీ వచ్చేది కాదు కదా అని అంటున్నారు. అదే విధంగా ఏపీలో లక్షలాది ఉద్యోగాలు ఇస్తామని ఇప్పటిదాకా ఇవ్వలేదని వైసీపీ అంటోంది. కానీ టీడీపీ కూటమి ప్రభుత్వం పరిశ్రమలు తెచ్చి అభివృద్ధి చేస్తామని చెబుతోంది. తద్వారా పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పన జరుగుతుందని అంటోంది. దానిని యువత కచ్చితంగా నమ్ముతోందని కూడా ఈ ఫలితాలు చెబుతున్నాయని అంటున్నారు. ఏపీలో సంక్షేమ పథకాలు గత పది నెలలుగా అమలు కాకపోయినా యువత మాత్రం కూటమికి ఎందుకు ఓటేసినట్లు అంటే ఈ పప్పు బెల్లాలు పంచడం కంటే అభివృద్ధి చేస్తేనే ఏపీకి శాశ్వతంగా ప్రగతి దక్కుతుందని భావిస్తున్నారా అన్నది కూడా ఆలోచిస్తున్నారు. ఇక వైసీపీ విషయానికి వస్తే కూటమి పట్ల తీవ్ర వ్యతిరేకత ఉందని అంటూ వచ్చారు.

### పవన్ జోలికి వస్తే వదిలిపెట్టం

నిరసిస్తూ సీనియర్ నేతలు, మంత్రులతో కలిసి మంత్రి లోకేశ్ మీడియాతో మాట్లాడారు. జగన్ ఐదేళ్ల సీఎంగా ఉండగా ఎవరినీ కలవలేదని, ఇప్పుడు శాసనసభకు రాకుండా ముఖం చాటేస్తున్నారని విమర్శించారు. ప్రజలకు దూరంగా జీవించడానికి జగన్ అలవాటు పడ్డారని ఆరోపించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విషయంలో జగన్ ఆచితూచి మాట్లాడాలని సూచించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ నాయకత్వానికి ప్రజలు మద్దతు పలికారని గుర్తించుకోవాలన్నారు. పవన్ కోసం మాట్లాడే ముందు జగన్ తనకు వచ్చిన సీట్లు, పులివెందులలో వచ్చిన మెజార్టీని చూసుకోవాలన్నారు. జగన్ ఫ్రస్టేషన్ లో ఉన్నారని తమకు అర్థమవుతోందని చెప్పిన లోకేశ్.. ఆయన అధికారంలో ఉన్నప్పుడు దౌర్జన్యాలు, అవినీతి, అడ్డగోలుతనంతో వ్యవహరించారన్నారు. ప్రతిపక్షంలో నీతులు, విలువలు గురించి జగన్ మాట్లాడటం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఒక ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి వాస్తవాలకు వ్యతిరేకంగా మాట్లాడకూడదన్నారు. జగన్ తీరును పరిశీలిస్తే ఆయనకు ఏమీ రాదు, తెలియనది అర్థమవుతోందని వ్యాఖ్యానించారు. జగన్ కి అధికార కాంక్ష ఎక్కువన్న విషయం అందరికీ తెలిసిందేనని చెప్పిన లోకేశ్.. తండ్రి శవం పక్కన పెట్టుకుని అధికారం కోసం సంతకాలు సేకరించిన విషయాన్ని ఎవరూ మరచిపోలేదన్నారు. 2019లో సొంత బాబాయ్ ని లేపేసి, తమపై నిందలు వేశారన్నారు. అలాంటి వ్యక్తులు ఉప ముఖ్యమంత్రిపై మాట్లాడటం బాధగా ఉందన్నారు. తమ ప్రభుత్వంలో బూతులు తిట్టే శాసనసభ్యులు లేరని తెలిపారు. వైనాట్ 175 అన్నవారికి 11 స్థానాలు ఇచ్చిన విషయం తెలుసుకోవాలన్నారు. ప్రజలే మీకు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదన్నారు. ప్రజలు 11 స్థానాలు ఎందుకిచ్చారో ఇప్పటికైనా ఆలోచించాలన్నారు. ఎమ్మెల్యేలుగా గెలవకుండా అసెంబ్లీకి వస్తానంటే కుదురుతుందా? అని ప్రశ్నించారు. జగన్ రాత్రులు ఆత్మలతో మాట్లాడుతూ పగలు ఏవేవో పనులు చేస్తుంటారని అన్నారు.

### యుద్ధం మొదలు?

అవుతున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకేతాలు పంపుతున్నారు. ఏపీలోని రాయలసీమ, పల్నాడు జిల్లాల్లో కరువు రూపుమాపడానికి గోదావరి జలాలను తరలించాలనే చంద్రబాబు ప్రణాళికను అడ్డుకునేందుకు రేవంత్ రెడ్డి రంగంలో దిగారు. ఇప్పటికే రెండు రాష్ట్రాల మధ్య క్రిష్ణా జలాల సమస్య ఉండగా, తాజాగా గోదావరి జలాలను వాడుకునేందుకు ఏపీ చేస్తున్న ప్రయత్నాలను ఆదిలోనే అడ్డుకోవాలని తెలంగాణ ప్రభుత్వం సిద్ధమవుతోంది. దీంతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వైఖరిపై ఏపీ సీఎం చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణంపై రేవంత్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేయడంపై చంద్రబాబు స్పందించారు. సముద్రంలో వృథాగా కలిసే నీటినే తాము వాడుకోవాలని అనుకుంటున్నామని తెలిపారు. వృథా నీటితో బనకచర్ల కడితే తప్పేంటని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మిస్తే తాము అభ్యంతరం చెప్పలేదన్న విషయాన్ని గుర్తుచేశారు.

### కూటమి దూకుడు !

సంకేతాలు కూడా వచ్చాయి. అంతే.. ఒక్కసారిగా మళ్లీ కేసులు-అరెస్టులతో కూటమి సర్కారు కొరడా ఝుళిపించడం ప్రారంభించింది. పోసాని కృష్ణ మురళి తో ప్రారంభమైన ఈ వ్యవహారం.. ఇప్పుడు మాజీ మంత్రి రజనీ వరకు వచ్చింది. ఇలా.. తగ్గినట్టే తగ్గి. కూటమి దూకుడు పెంచడంతో వైసీపీ నాయకులు మళ్లీ తెరమరుగు అయ్యే పరిస్థితి వచ్చింది. ప్రస్తుతం ఉన్న అంచనాల ప్రకారం.. చాలా మంది కీలక నాయకులపై త్వరలోనే కేసులు నమోదయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. వీరిలో అంబటి రాంబాబు, ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి, బొత్స సత్యనారాయణ కూడా ఉన్నారని కూటమి నాయకులు చెబుతున్నారు. అయితే.. వీరిపై ఎలాంటి కేసులు ఉన్నాయో చూడాలి. కానీ.. రాష్ట్ర వ్యాప్తంగా కేసులు ఉన్నాయని కూటమి నేతలు చెబుతున్న మాట. ఇక, కూటమి నాయకులు ఈ దూకుడు పెంచడానికి కారణం ఏంటనేది కూడా.. రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు పూర్తయిన తర్వాత.. సహజంగానే అంతో ఇంతో వ్యతిరేకత వచ్చే అవకాశం ఉంది. దీనిని మరింత పెంచకుండా ఉండాలన్న వ్యూహంతోపాటు.. ఇక, అంతా అయిపోయింది.. కూటమి తమను ఏమీ చేయలేదన్న ధీమాతో ఉన్న నాయకులకు సరైన ట్రీట్‌మెంటు ఇవ్వాలన్న ఉద్దేశం అయి ఉంటుందన్న విశ్లేషణలు కూడా వస్తున్నాయి. మరి ఏం జరుగుతుందో చూడాలి.

### మోసం, దగా, వంచన

మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తూ, వారి పాలనలో జరిగిన అరాచకాలను, మోసాలను వివరించారు. అలాగే, బడ్జెట్ కేటాయింపులపై ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు.

వైఎస్ జగన్ ప్రెస్ మీట్ లోని ముఖ్య వ్యాఖ్యలు:

ప్రతిపక్షాన్ని విస్మరించడం: అసెంబ్లీలో ప్రతిపక్షం చెప్పే విషయాలను పట్టించుకోకపోవడం వల్లే మీడియా ముందుకు రావాల్సి వచ్చిందని జగన్ తెలిపారు.

బడ్జెట్‌పై ఆరోపణలు: చంద్రబాబు ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెండు బడ్జెట్‌ల్లో "సూపర్ సిక్స్" మరియు "143 హామీలు" కేవలం ప్రచార నిమిత్తమేనని, నిధుల కేటాయింపులు చాలా తక్కువగా జరిగాయని అన్నారు.

చంద్రబాబు మోసపూరిత హామీలు:

"బాబు ష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారెంటీ" అనే నినాదం ఇప్పుడు "బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ"గా మారిందని జగన్ అన్నారు. 20 లక్షల ఉద్యోగాలు, రూ.3 వేల నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి, ఇప్పుడు వాటిపై సమాధానం చెప్పడం లేదని విమర్శించారు. గత తొమ్మిది నెలల్లో 4 లక్షల ఉద్యోగాలు ఇచ్చేశామని ప్రకటించినా, బడ్జెట్‌లో సరైన కేటాయింపులు లేవని అన్నారు.

కూటమి ప్రభుత్వం అబద్ధాలు:

ఉద్యోగ భృతి: నిరుద్యోగ భృతి రూ.72 వేలు కింద తప్పించారని ఆరోపించారు.

రంగం: 2024-25 సోషియో ఎకనమిక్ సర్వే ప్రకారం 27 లక్షల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పినా, బడ్జెట్‌లో ఉల్లేఖనం లేదని ప్రశ్నించారు.

### బీజేపీలోకి విజయసాయిరెడ్డి

గా నిలబడ్డారు. అటువంటి పెద్దాయన వైసీపీని వీడిపోతారు అని ఎవరూ కలలో కూడా అనుకోలేదు. వైసీపీలో విజయసాయిరెడ్డి స్థానం శాశ్వతం అనుకున్నారు. ఆయనకు అదే పార్టీ తప్ప మరేదీ కాదు ఆయనకు ఆపషన్ అన్నది ఎప్పటికీ తట్టను కూడా తట్టదు అనుకున్నారు. కానీ ఇది రాజకీయం. అనుకున్నవి జరగవు. అనుకోనివి జరుగుతాయి. అందుకే విజయసాయిరెడ్డి 2025 కొత్త ఏడాది వస్తూనే వైసీపీకి గట్టి షాక్ ఇచ్చేశారు. ఆయన జనవరి నాలుగవ వారంలో వైసీపీకి రాజీనామా చేశారు. అంతే కాదు రాజకీయాలకే దూరం అన్నారు. వ్యవసాయం చూసుకుంటాను అన్నారు. ఇక ఇదే తన జీవితంలో అసలైన లక్ష్యమని అన్నారు. కట్ చేస్తే ఆయన తాజాగా ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్ ఖర్ హైదరాబాద్ వచ్చిన వేళ ఆయనకు స్వాగతం పలుకుతూ కనిపించారు. దాంతో ఆయన రాజకీయం వీడాలనుకున్నా వీడేది కాదని విశ్లేషకులు భావిస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో మరో వార్త జోరుగా ప్రచారంలోకి వస్తోంది. విజయసాయిరెడ్డి బీజేపీలో చేరిపోతారు అని. ఆ పార్టీతో విజయసాయిరెడ్డికి మంచి సంబంధాలు ఉన్నాయి. ఆయన 2016లో రాజ్యసభకు తొలిసారి నెగ్గారు. నాటి నుంచి కేంద్ర పెద్దలతో ఆయనకు గుడ్ రిలేషన్స్ ఉన్నాయి. ఎంతలా అంటే ఒక దేశ ప్రధాని ఆయన పేరుని గుర్తుంచుకుని మరీ పిలిచేటంతగా. అంతే కాదు అత్యంత శక్తివంతమైన నేతగా గుర్తింపు ఉన్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా అయితే ఆయనకు అపాయింట్మెంట్లు కోరిన వెంటనే ఇచ్చేంత పలుకుబడి ఉందని. ఇలా ఢిల్లీ సర్కిల్స్ లో రకరకాలుగా ప్రచారం అయితే ఉంది. నిజానికి విజయసాయిరెడ్డికి బీజేపీ పెద్దలతో మంచి పరిచయాలు ఉన్నాయి.

### నాగబాబుకు లైన్ క్లియర్.. వర్మకూ చాన్స్..?

చర్చ జరుగుతోంది. ఆయనకు ఈ సారి ఎమ్మెల్సీ అవకాశం ఇస్తారా? లేదా? అన్నదే సస్పెన్సుగా మారింది. కూటమిలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ పదవులకు తీవ్ర పోటీ కనిపిస్తోంది. రిటైర్ అవుతున్న ఎమ్మెల్సీలు మళ్లీ అవకాశమివ్వాలని కోరుతుండటంతోపాటు గత ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్న త్యాగరాజులు కూడా ఎమ్మెల్సీ చాన్స్ అడుగుతున్నారు. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది ఆసక్తి రేపుతోంది. ముఖ్యంగా పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ, మైలవరం మాజీ ఎమ్మెల్యే దేవినేని ఉమాలకు అవకాశం వస్తుందా? లేదా? అనేది రాష్ట్రవ్యాప్తంగా చర్చకు దారితీస్తోంది. డిప్యూటీ సీఎం పవన్ కోసం సీటు త్యాగం చేసిన వర్మ పేరు దాదాపు ఖాయమేనని ప్రచారం జరుగుతున్నా, అందులో ఎంత వాస్తవం అనేదే ఉత్కంఠ రేపుతోంది. మొత్తం ఐదు ఖాళీల్లో ఒకటి జనసేనకు ఖరారైంది. మిగిలిన నాలుగింట్లో వర్మను ఒకటి కేటాయిస్తే మిగిలిన మూడు ఎవరికి అన్న చర్చ కూడా పెద్ద ఎత్తున జరుగుతోంది. నాగబాబు, వర్మ ఇద్దరూ అగ్రవర్ణాలకే చెందిన వారు కావడంతో మిగిలిన మూడు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ నేతలు ఆశిస్తున్నారు. దీంతో మాజీ మంత్రి ఉమాకు చాన్స్ కష్టమే అన్న వాదన వినిపిస్తోంది. ఉమ్మడి క్రిష్ణా జిల్లా నుంచి ఉమా స్థానంలో బీసీ సామాజిక వర్గానికి చెందిన బుద్దా వెంకన్న పేరు పరిశీలిస్తున్నట్లు చెబుతున్నారు. అదే సమయంలో మైనార్టీ నేతలు కేఎం సైఫుల్లా, మహ్మద్ నజీర్ పేర్లు తెరపైకి వచ్చాయి.

### రోజాతో ఆడేసుకుంటారా?

మంత్రి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. మాజీ మంత్రి, వైసీపీ అధికార ప్రతినిధి ఆర్కే రోజాకు కూటమి ప్రభుత్వం షాక్ ఇచ్చింది. 'ఆడుదాం ఆంధ్ర' ఆటల పోటీల్లో రోజాతోపాటు వైసీపీ హయాంలో ఎమ్మెల్యేలుగా పనిచేసిన వారికి కమీషన్లు అందాయని ప్రభుత్వానికి ఫిర్యాదులు వచ్చినట్లు శాసనమండలిలో మంత్రి రామప్రసాద్ రెడ్డి ప్రకటించారు. ఈ ఫిర్యాదులపై విచారణ జరిపేందుకు స్వతంత్ర కమిటీని వేస్తున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. వైసీపీ హయాంలో క్రీడాభివృద్ధి కోసమని 'ఆడుదాం ఆంధ్ర' పేరిట ఆటల పోటీలు నిర్వహించారు. ఇందులో దాదాపు వంద కోట్ల రూపాయల మేర అవకతవకలకు పాల్పడినట్లు మాజీ మంత్రి రోజాతోపాటు పలువురు అధికారులపై ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో విచారణకు కమిటీ వేయడం విశేషం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలోనే రోజాపై అరోపణలు చేస్తూ విజయవాడకు చెందిన ప్రైవేటు వ్యక్తి ఫిర్యాదు చేశారు. రోజాతోపాటు అప్పటి ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు ధర్మాన క్రిష్ణదాస్ పైనా అనుమానాలు వ్యక్తం చేశాడు. దీంతో రోజా అవినీతిపై ప్రభుత్వానికి అస్త్రం దొరికినట్లైందని అంటున్నారు. ప్రభుత్వంపై విమర్శలతో విరుచుకుపడుతున్న రోజాపై ప్రభుత్వం బ్రహ్మాస్త్రం ప్రయోగించడానికి సిద్ధమవుతుందా? అనేది టెన్షన్ పుట్టిస్తోంది. ఇప్పటికే సినిమా రంగం నుంచి రాజకీయాల్లోకి వచ్చిన పోసాని జైలులో ఉండగా, డైరెక్టర్ ఆర్జీవీ కేసులు ఎదుర్కొంటున్నారు.ఏదిఏమైనా ఈ వ్యవహారంపై ప్రభుత్వం నియమించిన కమిటీ ఏం తేలుస్తుందో చూడాల్సిందే..

### విజయసాయిరెడ్డికి హైకోర్టు షాక్ !

ఇదే విషయంపై జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్ హైకోర్టులో పిల్ వేయడం, విచారణలో నేహారెడ్డి కంపెనీ అక్రమాలపై హైకోర్టు సీరియస్ అవడం వంటి పరిణామాలు వీఎస్ఆర్ కు షాకింగ్ గా చెబుతున్నారు. విశాఖ-భీమిలి బీచ్ రోడ్డులో అక్రమ నిర్మాణాలపై హైకోర్టులో ఈ రోజు విచారణ జరిగింది. సీఆర్ జడ్ నిబంధనలకు విరుద్ధంగా గోడ నిర్మించారని ఉన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. విజయసాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డి వ్యాపార భాగస్వామిగా ఉన్న కంపెనీపైనా న్యాయస్థానం మండిపడింది. కంపెనీపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఆదేశించిన న్యాయమూర్తి.. క్రిమినల్ చర్యలు తీసుకోవాలని సూచించడం సంచలనంగా మారింది. సముద్ర తీరానికి అనుకుని నేహారెడ్డి కంపెనీ అక్రమ నిర్మాణాలు చేపట్టిందని జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్ పిల్ వేసిన విషయం తెలిసిందే.

# పోలవరం గ్రామసభలు పారదర్శకంగా జరగాలి

## ఐటీడీఏ పీవో అపూర్వ భరత్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌లకు దిశానిర్దేశం

**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్ :** పోలవరం గ్రామసభలు భూ సేకరణ తదితర అంశాలపై చింతూరు ఐటీడీఏ పీఓ అపూర్వ భరత్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లకు బుదవారం దిశా నిర్దేశం చేశారు. బుదవారం ఐటీడీఏ కార్యాలయం లో ఆయన ఆర్ & ఆర్ అధికారి చింతూరు వారి ఆధ్వర్యంలో పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ 41.15 కాంటూరు పరిధి లో ఉన్న ఫేజ్ 1బి లో ఉన్న 32 గ్రామాల యొక్క భూ సేకరణ మరియు ఆర్ & ఆర్ తదుపరి జరిగే గ్రామ సభల గురించి కూలంకషంగా చర్చించి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు, తహసీల్దార్ లు మరియు, ఎంపీడీవో లకు తగ్గు సూచనలు జారీ చేయటం అయినది. ఈ సమావేశంలో భూమికి భూమి మరియు కాలనీలకు భూమి ట్రైఅబ్స్ కొరకు యేటపాక మండలంలో వీలు అయినంత త్వరగా భూమిని ఎస్‌డిసిలు గుర్తించాలని, ఈ క్రమంలో యేటపక మండలంలో 28 ముంపుకు గురి కానీ గ్రామాలలో భూమి ని ఇది వరకే గుర్తించము అని తెల్పినారు. అదేవిధంగా గ్రామసభల షెడ్యూలు తయారు చేయాలని %ూణజ% లకు ఆదేశాలు జారీ చేసినారు. ఈ యొక్క గ్రామసభ లలో ఏ ఒక్క అర్హులైన నిర్వసితుడు కి అన్యాయం జరగకూడదు అని పేర్కొన్నారు. ప్రతి నిర్వాసితుడికి కి న్యాయం జరిగే విధంగా తగ్గు చర్యలు తీసుకోవటం జరుగుతుంది అని నిర్వాసితులను ఉద్దేశించి మాట్లాడారు. సోషియో ఎకనామిక్ సర్వే ద్వారా ఇప్పటికే మూడు మండలాల్లో 13790 పిడిఎఫ్ లు గుర్తించడం జరిగింది. ఈ యొక్క సర్వే పంచాయతీ



సెక్రెటరీ, తహసీల్దార్ మరియు ఆర్ & ఆర్ అధికారి యాప్ లాగిన్ లో ఇంతక ముందు జరిగినది. ఇంతకు ముందు గ్రామ సభల కోసం పంచాయతీ కార్యాలయాలలో పొంది పర్చిన డేటాలో తహసీల్దార్ మరియు పంచాయతీ సెక్రటరీ లాగిన్ లో ఉన్న డేటా ను ప్రదర్శించలేదు. ప్రాజెక్ట్ అధికారి ఐటిడిఏ చింతూరు వారు దీని గురించి మాట్లాడుతూ పంచాయతీ సెక్రెటరీ మరియు తహసీల్దార్ లాగిన్ లో ఉన్న డేటా ను క్లియర్ చేసి మరల మొత్తం నిర్వాసితులు డేటాను ప్రదర్శించాలని అని ఆర్ & ఆర్ శాఖ వారిని ఆదేశించడం అయినది. ఆర్ %డ% ఆర్ మరియు ఇండ్ల స్ట్రక్చరల్ వాల్యుయేషన్, భూ నష్ట పరిహారంకి సంబంధించి మధ్య వర్తులను నమ్మి మోసోవద్దని ప్రాజెక్ట్ అధికారి నిర్వాసితులను ఉద్దేశించి మాట్లాడినారు. ఇండ్ల స్ట్రక్చరల్ వాల్యుయేషన్ మరియు భూ సేకరణ, ఆర్ & ఆర్ గ్రామసభలకు ఎటువంటి సంబంధం లేదు అని వాటి యొక్క ఇండ్ల స్ట్రక్చరల్ వాల్యుయేషన్ ఇంజనీరింగు డిపార్టుమెంటు వారు వాల్యూషన్ వేస్తున్నారు అని పేర్కొన్నారు. ఈ గ్రామ సభలను ఎటువంటి అవకతవకలు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా నిర్వహించాలని అధికారాలకు చెప్పినారు. ఈ యొక్క గ్రామసభలు మార్చి రెండవ లేదా మూడవ వారంలో నిర్వహించేవిధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నాము అని తెల్పిన్నారు. అదే విధంగా 41.15 కాంటూరులో ఫేజ్ 1A సంభంధించి 22 గ్రామాలను వచ్చే వరదలుకు తరలిచే విధంగా మరియు కాలనీ లలో కొన్ని సదుపాయాలు పెండింగ్ ఉన్నవి వాటిని పూర్తి చేసిన్ వీలు అయింత త్వరగా తరలించే విధంగా ప్రణాళిక లు చేస్తున్నాము అని తెల్పిన్నారు. ఈ 22 గ్రామల ఆధార్ కార్డ్ అడ్రెస్ లు, రేషన్ కార్డ్ లు , పెన్షన్ కార్డ్ లు, ఉపాధి హామీ కార్డ్స్ మార్పులు కూడా త్వరలో చేయాలని సంబందిత MPDOs కి ఆదేశించారు. అదే విధంగా కొన్ని గ్రామాలలో వరదకు ముంపు గురి అవుతున్న గ్రామాల సంబందించిన ప్రతిపాదనలు ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్ వారికి పంపి త్వరలో ఈ గ్రామాలను గుర్తించి ఈ గ్రామాలకు కూడా భూ ,ఇండ్ల మరియు ఆర్ & ఆర్ నష్ట పరిహారము ఇప్పించే విధంగా కృషి చేస్తామూ అని పేర్కొన్నారు. త్వరలోనే భూ సేకరణ, ఆర్ & ఆర్ సంబందించి frequently ask questions కూడా గ్రామ సచివాలయాలలో పొందుపర్చడం జరుగుతుంది. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కరు ఇతర ఎస్‌డిసి లు, నాలుగు మండలాల తహసీల్దార్స్ మరియు నాలుగు మండల ఎంపిడిఓ లు పాల్గొనటం జరిగినది.

# విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

గురువారం
మార్చి/6/2025




www.viswamvoice.com

### కూటమి ప్రభుత్వంలో అర్హులందరికీ

# సొంత ఇల్లు కల్పనే మా లక్ష్యం

**- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్**

**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రాపురం నియోజకవర్గంలో నూతనంగా గృహాలు నిర్మించుకునే వారికి ఇదొక శుభవార్త. సొంత ఇల్లులేని అర్హులందరికీ గృహాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్రాపురం నియోజక వర్గంలోని రామచంద్రాపురం రూరల్, రామచంద్రాపురం మునిసిపాలిటీ, కె.గంగవరం, కాజులూరు మండలాల్లో గృహాలు నిర్మించుకొనే లబ్దిదారులకు కూటమి ప్రభుత్వం గృహ నిర్మాణ సంస్థ ద్వారా ఇల్లు లేని అర్హులైన పేదలందరికి గృహ నిర్మాణానికి ఒక్కొక్క ఇంటికి రూ.2 లక్షల 50 వేల రూపాయిలు మంజూరు చేయడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇది కాకుండా ఎస్సీ,చేనేత కుటుంబాలకు రూ.50 వేలు,ఎస్టి లకు రూ. 75 వేల రూపాయలు అదనంగా మంజూరు చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు.ఈ పథకములో ఇల్లు నిర్మాణం కోసం అర్హత ఉన్న లబ్ధిదారులంతా సమీప గ్రామ సచివాలయములో కుల, ఆదాయ, నివేశన స్థలము యొక్క పొజిషన్ సర్టిఫికట్ రిజిస్టర్డ్ డాక్యుమెంట్ లేనిచో లబ్ధిదారు ఆధార్ కార్డు,



భార్యభర్తల ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంకు అక్కౌంట్, ఆధార్ కార్డ్‌కు లింక్ చేసిన ఫోన్ నెంబరు తదితర జిరాక్స్ కాపీలుతో ఇంటి మంజూరుకు వీలుగా సంబంధిత గ్రామ సచివాలయం నందు ఇవ్వాలని కోరారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ 2.0 సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ పథకం చేపట్టిందని మంత్రి సుభాష్ వివరించారు.

# ఎన్నికల ముందు చేసిన శపథం మాటేమిటో..

**- ఈ ఎమ్మెల్యే తీరుతో విస్తుపోతున్న ప్రజలు**
**- ఆదిరెడ్డి వాసు తీరుపై మాజీ ఎంపీ భరత్ విమర్శలు**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** అనేక అసాంఘిక కార్యకలాపాలు నడుపుతూ,తాజాగా కోట్లాది రూపాయల భూవ్యవహారాల్లో కూడా తలదూరుస్తూ తనకు తానే సాటి అని నిరూపించుకుంటున్నారని వైయస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ఒక ప్రకటనలో ఘాటు విమర్శించారు.తాను బురదలో ఉంటూ, ఎదుటి వారిపై బురద జల్లడం ఆయనకు అలవాటేనని ఎన్నో సంఘటనలు రుజువుచేస్తున్నాయని భరత్ పేర్కొన్నారు.మీడియా సైతం కోడై కూస్తున్నా సరే,ఈ ఎమ్మెల్యే తీరు మారడం లేదని వ్యాఖ్యానించారు. వైసిపి అధికారంలో ఉండగా, అందులోని కొంత మందితో అంటకాగి, తనపనులు నెరవేర్చుకుని, ఇప్పుడు కూడా అదే పంథాలో వెళుతూ ఇది వ్యాపార లక్షణం అంటి చాటిచెబుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. రాజమండ్రిలో ఇంతవరకూ ఏ ఎమ్మెల్యే కూడా లేని అప్రతిష్ట మూటగట్టుకున్న ఘనత ఈయనకే దక్కుతుందని మార్గాని భరత్ పేర్కొన్నారు. గౌతమీ సూపర్ బజార్ కి చెందిన దేవీచౌక్ లోని 300గజాల స్థలం లీజు విషయంలో వైసిపి ప్రభుత్వ హయాంలో తనకు 5కోట్ల రూపాయల లంచం ఇచ్చారంటూ తీవ్రమైన ఆరోపణలు చేసి, కరపత్రాలు సైతం ముద్రించి తనపై బురదజల్లారని ఆయన గుర్తుచేశారు. తాము అధికారంలోకి వస్తే,అక్రమ లీజు రద్దుచేసి, అవినీతికి పాల్పడిన వారిని జైలుకి పంపుతానని శపథం కూడా చేసారని,తీరా ఎమ్మెల్యే అయ్యాక అదే స్థలంలో అదే లీజుదారుడు నిర్మాణాలు చేస్తుంటే, ఏం చేస్తున్నారని భరత్ ప్రశ్నించారు. మరి డబ్బు ఏమైనా ముట్టిందా అందుకేనా ఇప్పుడు నోరు మెదపడం లేదని ఆయన మండి పడ్డారు. ఎదుటివారిపై ఆరోపణలు చేసి, దులిపేసుకోవాలంటే కుదరదని, ఎన్నికల ముందు చెప్పినట్లు ఈ లీజు వ్యవహారంపై వాస్తవం ఏమిటో తేల్చాలని భరత్ సవాల్ చేసారు. లేని పక్షంలో తాము కూడా ధర్నాకు దిగుతామని, వదిలిపెట్టేది లేదని ఆయన హెచ్చరించారు. పందిరి మహాదేవుడు సత్రానికి సంబంధించి దేవదాయశాఖ అధీనంలో ఉన్న జెఎన్ రోడ్డులోని కోట్లాది రూపాయల విలువైన సుమారు నాలుగెకరాల భూమిని వైసిపి హయాంలో కొందరు అన్యాయంగా తక్కువ రేటుకి కొట్టేయాలనుకుంటే, తాను అడ్డుకున్నానని భరత్ ప్రస్తావించారు. ఇప్పుడు అదే స్థలాన్ని తక్కువ ధరకు కొట్టేయాలన్న ప్రయత్నం జరుగుతోందని ఆయన అనుమానం వ్యక్తంచేశారు. ఇందుకు ఈవీఎం ఎమ్మెల్యే అండదండలు ఉన్నాయని ఆయన ఆరోపించారు. ఎందుకంటే ఎమ్మెల్యే బంధువు ఇంట్లో పెళ్లి వేడుకకు సదరు స్థలాన్ని శుభ్రం చేయడం ఇందుకు నిదర్శమని ఆయన పేర్కొన్నారు. దీనిపై తాను వేసిన ప్రశ్నకు ఇంత వరకు సమాధానం కూడా లేదని భరత్ పేర్కొన్నారు. ఈ రెండు ఘటనలు చూస్తే, ప్రతిష్టాత్మక రాజమండ్రి నుంచి ఎంతోమంది ఎమ్మెల్యేలు గెలిచి మంచి పేరు తెచ్చుకున్నారని, ఇంతవరకు ఏ ఎమ్మెల్యే మీద లేని భూ దందా ఆరోపణలు ఈవిఎం ఎమ్మెల్యే ఉన్నాయని భరత్ వ్యాఖ్యానించారు. ఇక మద్యం షాపుల్లో సైతం ఈవీఎం ఎమ్మెల్యే పెట్టుబడులు పెట్టి, వాటిని అనుచరులతో నడిపిస్తున్నారని, ఈ విషయం నగరంలో ఎవరినీ కదిపినా తెలుస్తుందని భరత్ పేర్కొన్నారు.ఆయన తండ్రి గతంలో వైసిపిలో ఉండడం వలన తమ పార్టీలో కొందరితో సంబంధాలు కొనసాగిస్తూ, వైసిపి వాళ్ళను కూడా కలుపుకుని మద్యం సిండికేట్ మూడు పువ్వు ఆరుకాయలుగా ఈవీఎం ఎమ్మెల్యే నడుపుతున్నారని జనం నుంచి వినిపిస్తోందని ఆయన పేర్కొన్నారు.

మద్యం షాపులను బార్లుగా మార్చేస్తున్నారని, ఇక బెల్టు షాపులైతే విచ్చలవిడిగా తెరిచేస్తున్నారని భరత్ ఆరోపించారు. అలాగే ఇసుక దందా కూడా యథేచ్ఛగా సాగిస్తున్నారని ఆయన విమర్శించారు. ఎన్నికల ముందు ఒకవిధంగా ఎన్నికలయ్యాక మరోవిధంగా ఈవీఎం ఎమ్మెల్యే వ్యవహారం ఉందని ప్రజలు విస్తుపోతున్నారని భరత్ పేర్కొన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని తీరు మారకపోతే తగిన గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు.

### ఆంగ్ల వ్యాకరణ దినోత్సవం

# ప్రియదర్శినీ బాలవిహార్ లో ఈజీఎఫ్-8

**- గ్రామర్ పట్ల పిల్లలలో ఉండే భయాన్ని తొలగించాలి**

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** అమెరికాలో 2008లో మొదలైన ఇంగ్లీష్ గ్రామర్ దే(ఆంగ్ల వ్యాకరణ దినోత్సం) సంప్రదాయాన్ని ఒక దశాబ్ద కాలంగా స్కూలులోనూ నిర్వహిస్తూ వస్తున్నామని, దీని వల్ల ఇంగ్లీషు గ్రామరు పట్ల పిల్లలు ఆకర్షితులవుతున్నారని, ముఖ్యంగా గ్రామర్ పట్ల చాలా మంది పిల్లలలో ఉండే భయాన్ని పోగొట్టగలుగుతున్నామని కరస్పాండెంట్




అద్దంకి బుద్ధచంద్రదేవ్ అన్నారు. కేవలం ఒక రోజు జరిగే ఈ కార్యక్రమం ఎన్నో సత్ఫలితాలను ఇస్తూండటం గమనించి ఈ సంవత్సరం మరిన్ని రోజులకు విస్తరిస్తూ మార్చి 4వ తేదీ నుండి 13వ తేదీ వరకు వరసగా 8 పని దినాలలో ప్రతిరోజు ఒక గంట సమయం ఈ ప్రత్యేక కార్యక్రమ నిర్వహణకు పూనుకున్నామని ఆయన అన్నారు. ఇంగ్లీష్ గ్రామర్ ఫెస్ట్-8 (ఈ జి యాఫ్-8) పేరుతో జరిగే ఈ ప్రత్యేక కార్యక్రమంలో పిల్లలు తాము ముందుగా నేర్చుకున్న అనేక అంశాలను వివిధ పద్దతులలో ప్రదర్శిస్తారని ఆయన అన్నారు.8 రోజుల కార్యక్రమాలలో పిల్లలు స్వయంగా రాసిన చార్టుల ప్రదర్శన,ఇంగ్లీషు గ్రామరు గీతాలు పాడటం, రైమ్స్ చెప్పడం, స్పీచ్ లు ఇవ్వడం, సేయింగ్స్ వివరించడం, స్టోరీ టెల్లింగ్, టెస్ట్ బుక్ రీడింగ్, గుడ్ హ్యాండ్ రైటింగ్, స్పెల్-బి ఇలా అనేకం ప్రకటిస్తారు, ప్రదర్శిస్తారు.ఈ కార్యక్రమాల మొదటి రోజైన గ్రామర్ దే నాడు ప్రియదర్శినీ బాలవిహార్ వ్యవస్థాపకులు దివంగత అద్దంకి కేశవరావు పిల్లల కోసం రాసిన ప్రొవెర్బ్ ఎక్స్‌పేన్షన్స్ అముద్రిత పుస్తకంలోని ఆంగ్ల ప్రసిద్ధ సామెతలైన "వెరైటీ ఈస్ ద స్పైస్ ఆఫ్ లైఫ్", "క్యారెక్టర్ ఈస్ ఫేట్","నో పైన్ నో



గైన్","హానెస్టీ ఈజ్ ద బెస్ట్ పాలసీ","వేర్ దేరీజ్ ఎ విల్ దేరీజ్ ఎ వే","ఎ స్టిచ్ ఇన్ టైమ్ సేవ్స్ నైన్" వంటి దాదాపు 30 ప్రొవెర్బ్స్ (విలువైన నానుడులు)ను విడమరచి అర్ధవంతంగా చెప్పారు.స్కూల్ లైబ్రరీ బుక్స్‌ను ఎగ్జిబిషన్‌గా ఏర్పాటు చేసారు.వీటిలో చాలా వరకు లైబ్రరీ పీరియడ్‌లో పిల్లలు చదివిన పుస్తకాలే కావడం విశేషం.5న



నౌన్స్ అండ్ ప్రొనౌన్స్ డే, 6న వెర్బ్స్ అండ్ టెన్సెస్ డే,7న ప్రిపొజిషన్స్ అండ్ కంజంక్షన్స్ డే, 10న ఏడ్జక్టివ్స్ అండ్ ఏడ్వర్బ్స్ డే, 11న ఇంటర్జక్షన్స్ అండ్ పంక్చ్యుయేషన్స్ డే,12న ఆర్టికల్స్ అండ్ జెండర్స్ డే, 13న సినొనిమ్స్ అండ్ ఏంటొనిమ్స్ డే జరుపుతామనీ అన్నీ కూడా వాల్యూ ఎడ్యుకేషన్ లో భాగంగా జరుపుతామని స్కూల్ అకడమిక్ డైరెక్టర్ అద్దంకి సాహిత్య అన్నారు. ఏమి జరిపినా విలువలతో కూడిన ఉదాత్తమైన ఉన్నత ప్రమాణలతో కూడిన విద్యను పిల్లలకు అందించే సదుద్దేశంతో జరుపుతున్నామని ఆమె అన్నారు.

# 'సూర్యఘర్'పై విస్తృత ప్రచారం నిర్వహించాలి



**అమలాపురం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** విద్యుత్ వినియోగదారులకు చౌకగా సోలార్ విద్యుత్‌ను అందించే విధానంపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని ఏపీఈపీడీసీఎల్ సీఎండీ ఇమ్మడి పృథ్వీతేజ్ పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం సూర్యఘర్ పథకంపై విస్తృత ప్రచారం నిర్వహించాల్సిన ఆవశ్యకతను వివరించారు. కోనసీమ జిల్లా భట్లపాలెం బీవీసీ ఇంజనీరింగ్ కళాశాలలో జిల్లాలోని విద్యుత్‌శాఖ అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. విద్యుత్ బిల్లుల బకాయిలు, వసూళ్లపై సమీక్షించారు. సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుకు కేంద్రం అందిస్తున్న రాయితీపై అవగాహన కల్పించడం ద్వారా సోలార్‌విద్యుత్ వాడకాన్ని పెంపొందించి ప్రజలకు తక్కువ ధరకు విద్యుత్ అందించే అవకాశం ఉంటుందన్నారు. ప్రధానంగా వేసవి సీజన్‌లో ఎక్కడా లోఓల్టేజీ సమస్య లేకుండా చూడాలని, ట్రాన్స్‌ఫార్మర్లు ఓవర్ లోడ్ అయితే గుర్తించి అందుకు తగిన యాక్షన్ ప్లాన్‌లను సిద్ధం చేసుకోవాలని సూచించారు. సర్కిల్ పనితీరును సమీక్షించారు. తొలుత ఈదరపల్లిలోని విద్యుత్‌శాఖ కార్యాలయం వద్ద తూర్పు ప్రాంత విద్యుత్ సంస్థ పరిధిలోని ఆపరేషన్ సర్కిల్‌లో లైన్‌మెన్స్ దివస్‌ను పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో పృథ్వీతేజ్ పాల్గొన్నారు. అనంతరం సర్కిల్ కార్యాలయం ఏర్పాటుకు అనువైన భవనాలను పరిశీలించారు. ఆయా కార్యక్రమాల్లో సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎస్.రాజబాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టెక్నికల్ ఎస్.నాగేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు కె.రాంబాబు, కె.రత్నాలరాజు, ఏడీఈ, ఏఈలు పాల్గొన్నారు.

## 8న
# జాతీయ లోక్ అదాలత్

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ తూర్పు గోదావరి జిల్లా**

**కొత్తపేట విశ్వం వాయిస్ న్యూస్:** జాతీయ న్యాయసేవాధికార సంస్థ మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం తూర్పు గోదావరి జిల్లాలో ఈ దిగువ తెలుపబడిన అన్ని కోర్టుల యందు ది. 08.03.2025న (శనివారం) జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడును. రాజమహేంద్రవరం, అమలాపురం, కాకినాడ పెద్దాపురం పిఠాపురం, రామచంద్రపురం, రాజోలు, ఆలమూరు, తుని, ముమ్మిడివరం, కొత్తపేట ప్రత్తిపాడు, అనపర్తి రంపచోడవరం, అడ్డతీగల, ఈ జాతీయ లోక్ అదాలత్ నందు,కోర్టులలో పెండింగ్ లో ఉన్న సివిల్ తగాదాలు, యాక్సిడెంట్ కేసులు,బ్యాంకు కేసులు రాజీపడ్డదగ్గ క్రిమినల్ కేసులు మరియు ప్రీ-లిటిగేషన్ కేసులు రాజీమార్గం ద్వారా పరిష్కరింపబడును.కావున కక్షిదారులందరు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకుని జిల్లా వ్యాప్తంగా జరుగు జాతీయ లోక్ అదాలత్ నకు ది. 08.03.2025 న (శనివారం) ఉదయం 10 గంటల నుండి తమ యొక్క కేసులను ఆయా కోర్టుల నందు పరిష్కరించు కొనవలసినదిగా తెలియ జేయడమైనది. గంధం సునీత జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు చైర్మన్, వారి ఆదేశాల పై జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, తూర్పు గోదావరి జిల్లా వారు తెలియపరచడమైనది.

# రూ.27 అదనపు వసూలుకు రూ.27లక్షల భారీ జరిమానా




**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** ఎమ్మార్పీ కన్నా అదనంగా రూ.27 వసూలు చేసినందుకు కాకినాడ వినియోగదారుల కమిషన్ రూ.27 లక్షలు భారీ జరిమానా వడ్డించింది. కమిషన్ బెంచ్ తరపున అధ్యక్షుడు చెరుకూరి రఘుపతి వసంతకుమార్, చక్కా సుశీ, చాగంటి నాగేశ్వరరావు ఈ విధంగా తీర్పు చెప్పారు. వివరాలిలా ఉన్నాయి. కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ మండలం గంగనాపల్లికి చెందిన నున్న కుసుమ కళ్యాణ్ 2023, డిసెంబరు 8న హైదరాబాద్ బోడుప్పల్‌లో ఉన్న ట్యూలిప్స్ గ్రాండ్ హోటల్‌లో బిర్యానీలు, డ్రింకులు, మూడు మినరల్ వాటర్ బాటిల్స్ కలిపి రూ.3,083 జొమాటో డైనింగ్ పే ద్వారా చెల్లించి కొనుగోలు చేశారు. హోటల్ యాజమాన్యం రూ.20 ఎమ్మార్పీ గల వాటర్ బా టిల్‌ను ఒక్కొక్కటి రూ.29కి విక్రయించింది. మూడింటికి రూ.60కి బదులు రూ.87 వసూలు చేయడాన్ని కళ్యాణ్ గుర్తించి హోటల్ యాజమాన్యాన్ని ప్రశ్నించగా వారి నుంచి సరైన సమాధానం రాలేదు. దీంతో బాధితుడు తన న్యాయవాది ద్వారా నోటీసులు పంపినా హోటల్ యాజమాన్యం స్పందించకపోవడంతో కాకినాడ వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించాడు. అనంతరం కమిషన్ వారి సాక్ష్యాధారాలను పరిగణనలోకి తీసుకుని హోటల్ ట్యూలిప్స్ గ్రాండ్ నిర్వాహకులు దాహం తీర్చుకునే నీళ్ల బాటిల్‌పై వినియోగదారుడిపై అదనంగా రూ.9 భారం వేయడం అనైతికమని నిర్ణయించిం ది. ఈ రకంగా సమాజంలో వినియోగదారులను అన్యాయంగా దోచుకోవడం పరిపాటి అయినందున బాధితుడు కళ్యాణ్‌కు హోటల్ యాజమాన్యం రూ.25వేల నష్టపరిహారం, కోర్టు ఖర్చుల నిమిత్తం రూ.2వేలు చెల్లించడంతో పాటు తెలంగాణ సీఎం సహాయనిధికి రూ.27లక్షల భారీ జరిమానా చెల్లించాలని కమిషన్ తీర్పు ఇచ్చింది.

### గోకులాల షెడ్లను
## సొంత నిధులతో ప్రారంభించిన రైతులు

**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** పల్లె పండగ పేరుతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా చేపట్టిన అనేక పనులు అప్పుడే నీరసించాయి. బిల్లులు రాకపోవడంతో రెండు నెలలుగా ఎక్కడివి అక్కడే అన్నట్టు ఈసురోమంటున్నాయి. ప్రధానంగా సీసీ రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణానికి సంబంధించి బిల్లులు ఆలస్యం అవడంతో పలు చోట్ల వీటిని కాంట్రాక్టర్లు నిలిపివేశారు. బిల్లులు వచ్చాక తిరిగి చేద్దామనే ధోరణితో మధ్యలోనే వదిలేశారు. అటు గోకులాల షెడ్లను తొలుత సొంత నిధులతో ప్రారంభించిన రైతులు సైతం బిల్లులు రాక లబోదిబోమంటున్నారు. ఒక్క తూర్పుగోదావరి జిల్లాలోనే సుమారు రూ.4 కోట్ల వరకూ బిల్లులు విడుదల కావాల్సి ఉంది. ప్రధానంగా ఉమ్మడి తూర్పుగో దావరి జిల్లా వ్యాప్తంగా రూ.147 కోట్ల వరకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిలో రూ.110 కోట్లకుపైగా బకాయిలు సీసీ రోడ్లవే కాగా మిగిలినవి గోకులాల షెడ్ల బాకీలున్నాయి. అయితే బకాయిల్లో కేంద్రం నుంచి సగా నికిపైగా, మిగిలినవి రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ నుంచి విడుదల కావాల్సి ఉన్నాయి. మరో పక్క రైతులు ముందుకు రాని చోట్ల కాంట్రాక్టర్లు నిర్మించిన గోకులాల షెడ్లలో అప్పుడే నాణ్యతా లోపాలు బయటపడుతున్నాయి. కానీ పూర్తయిన, మధ్యలో కొనసాగుతున్న పనులకు సంబంధించి ఇంకా రూ.42 కోట్ల వరకు బకా యిలు పేరుకుపోయాయి. డిసెంబరు నెలాఖరు వరకు ఠంఛనుగా వచ్చిన బిల్లులు ఆ తర్వాత నుంచీ పూర్తిగా నిలిచిపోయాయి.



## బి.ఎస్.పి కార్యకర్తల
# మహా సదస్సును జయప్రదం చేయండి

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** మార్చి 10 వ తేదీన విజయవాడ వెన్యూ పంక్షన్ హాల్లో జరుగు బహుజన సమాజ్ పార్టీ కార్యకర్తల మహా సదస్సును జయప్రదం చేయాలనీ జిల్లా ఇంచార్జ్ కాశి లక్ష్మీ భవానీ కోరారు.అమలాపురం ఎర్రవంతెన వద్ద ఉన్న బహుజన సమాజ్ పార్టీ పార్లమెంట్ కార్యాలయంలో కరపత్రాలు ఆవిష్కరణ చేసారు. డా.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఉన్నా బహుజనులు అధిక సంఖ్యలో పాల్గోని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జాన్ మోషే, జిల్లా ఆర్గనైసింగ్ కార్యదర్శి కోలా త్రిమూర్తులు, అమలాపురం నియోజకవర్గం అధ్యక్షులు పెండెం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బుడితి దయా మహేష్, ప్రధాన కార్యదర్శి జె.ఎస్.డి.రాజు,తదితరులు పాల్గొన్నారు.



# "స్వచ్ఛ మండపేట ప్రతిజ్ఞ"

**మండపేట, విశ్వం వాయిస్ న్యూస్:** స్వచ్ఛ మండపేట గా తీర్చిదిద్దుతామంటూ ప్రజలు, మెప్మా ఆర్పీలు తో బుధవారం మున్సిపల్ కమీషనర్ టి.వి రంగారావు ప్రతిజ్ఞ చేయించారు. పరిసరాలు శుభ్రంగా ఉంచుతామని, ప్లాస్టిక్ రహిత మండపేట గా తీర్చిదిద్దుతామని, అలాగే తడి చెత్త, పొడి చెత్తలను వేరుగా శానిటరి సిబ్బందికి అందజేస్తామంటూ వారందరితో నినాదాలు చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఇఇ కె. శ్రీనివాస్, ఏఇఇ లు బి. ఆంజనేయులు, డి. పవన్ కుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ ఎం. సత్తిరాజు, మెప్మా సిఎంఎం సుజాత, ఆర్పీలు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.



## అబాకస్ జాతీయ స్థాయిలో
# మెరిసిన వాగ్దేవి నక్షత్రం




**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం స్థానిక శ్రీ వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు 3 వ తరగతి చదువుతున్న వై నక్షత్ర విశ్వం ఎడ్యుటెక్ వారు నిర్వహించిన అబాకస్ పోటీలలో పాఠశాల స్థాయిలోనూ, జిల్లా స్థాయిలో, రాష్ట్రస్థాయిలోను, అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. హైదరాబాదులో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీలలో తృతీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. మేనేజింగ్ డైరెక్టర్ ఆఫ్ విశ్వం ఎడ్యుటెక్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ హరిచరణ్ చేతుల మీదుగా పోటీ తదనంతరం జరిగిన అభినందన సభలో వై.నక్షత్ర తృతీయ బహుమతిని అందుకుంది. శ్రీ వాగ్దేవి స్కూల్ డైరెక్టర్ పరస భరత్ ప్రిన్సిపల్ డా" శ్రిష్టి శ్రీ రామచంద్ర మూర్తి హెచ్ ఎమ్ పిచ్చిక సుబ్రహ్మణ్యం వై నక్షత్రా ని అభినందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ పరసా భరత్ మాట్లాడుతూ గణిత శాస్త్రంలో చురుకుగా రాణించేందుకు ఉపకరించే అబాకస్ లో ప్రైమరీ స్థాయిలో విధిగా శిక్షణ అందించడం వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధం చేయడం ద్వారా ఇటువంటి మంచి ఫలితాలను సాధించడం హర్షనీయమని అన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా" శ్రిష్టి శ్రీ రామచంద్ర మూర్తి మాట్లాడుతూ విద్యార్థి సర్వతో ముఖాభివృద్ధికి ఉపయోగపడే అన్ని విభాగాల్లోనూ శిక్షణ అందించడం ద్వారా ఉత్తమ ఫలితాలను సాధించడంలో శ్రీ వాగ్దేవి స్కూల్ ముందుంటుందనే విషయం మరొకసారి మా విద్యార్థి నిరూపించిందని అన్నారు.


## కుంభమేళాను తలపించేలా
# జనసేన ఆవిర్భావ మహాసభ ఉండాలి

### - రామచంద్రపురం జనసేన పార్టీ కార్యాలయంలో దిశనిర్దేశం



**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్:** పిఠాపురంలో జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ మహా సభ కుంభమేళాను తలపించేలా ఉండాలని, ఆ స్థాయిలో విజయవంతం చేయాలని రామచంద్రపురం జనసేన పార్టీ ఆధ్వర్యంలో పిలుపునిచ్చారు. అందులో భాగంగా ఈనెల 14న పిఠాపురంలో జరిగే జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ మహాసభను జయప్రదం చేయాలనీ రామచంద్రపురం జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి కొత్తపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారై మాట్లాడారు. ఈ మహా సభకు జనాలను ఏ విధంగా తరలించాలి అనే విధివిధానాలపై ఆయన సమీక్షించారు.తమ అధినేత పవన్ కళ్యాణ్ ఎల్లప్పుడూ జనసైనికుల శ్రేయస్సును కోరుతూ ఉంటారన్నారు.ఈ మహాసభలో జనసైనికులు ఎవరికీ ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన అన్నారు. ఈ మహాసభ ద్వారా జనసేన పార్టీ మరింత బలపడాలని ఆయన అన్నారు. ఆవిర్భావ మహాసభ కోఆర్డినేటర్స్‌గా ఉన్న గంజి చిరంజీవి, జిత్తుగ నాగరాజు ఈ సమావేశానికి ఉదేశించి మాట్లాడుతూ రామచంద్రపురంలోని జన సైనికులు అందరికీ దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశానికి నియోజకవర్గం నుంచి జిల్లా కార్యవర్గం, పట్టణ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ఎంపీటీసీలు, యూత్ ప్రెసిడెంట్లు, రామచంద్రపురం, కాజులూరు, కె.గంగవరం మండలాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు, గ్రామ ప్రెసిడెంట్లు, కోఆర్డినేటర్లు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు వీర మహిళలు హాజరయ్యారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శులు సంపత్ డేగల సతీష్, బుంగారాజు, కె గంగవరం మండల అధ్యక్షులు సిర్రా రాజకుమార్ హాజరై తమ అమూల్యమైన సూచనలతో దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కాజులూరు మండల అధ్యక్షులు బొండా వెంకన్న,మట్టా దుర్గారావు, గుబ్బల శ్రీను,సత్యవాడ శ్రీహరి పంతులు, పోలిశెట్టి పెద్దబాబు, కొట్టు సాయిచంద్, కొండమూరి సత్యనారాయణ దొడ్డ దుర్గాప్రసాద్, విజయ్ కుమార్, అక్కిరెడ్డి శ్రీను, సాయిమణి, నిమ్మకాయల చక్రి, పాలూరు వీరబాబు, పడాల లోవరాజు, ఈతా శ్రీనివాస్, జగ్గంపూడి బాబులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు
# ఎగ్జామ్ కిట్స్ బహూకరణ



**రామచంద్రాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** ద్రాక్షారామ జిల్లా పరిషత్ హై స్కూల్ నందు 120 మంది పదవ తరగతి విద్యార్థులకు రోటరీ క్లబ్ సెక్రటరీ తాడాల బుజ్జి ఎగ్జామ్ కిట్స్ అందజేశారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ వి చిట్టినాగేశ్వరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలు రాయాలని సూచించారు. ప్రధానోపాధ్యాయిని రత్న పద్మావతి మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరుకావాలని శ్రద్ధగా చదివి ఉన్నత స్థానాలు చేరాలని సూచించారు.అనంతరం బుజ్జి మాట్లాడుతూ భవిష్యత్తులో ద్రాక్షారామ హైస్కూల్లో కుట్టుమిషన్ల శిక్షణ కేంద్రము, స్వచ్ఛమైన నీటిని అందించటం కోసం మరో ఆర్వో ప్లాంట్ కూడా ఏర్పాటు చేస్తానని తెలిపారు.విద్యార్థులు ఉన్నత మార్కులతో గనుక పాస్ అయితే వారందరికీ కూడా ప్రత్యేక బహుమతులు ఇస్తానని పేర్కొన్నారు. పదవ తరగతి ఫేర్వెల్ ఫంక్షన్ లో విద్యార్థులు క్రమశిక్షణగా మెలిగినట్లు విస్సు మాస్టారు తనకు చెప్పారని,అలాగే పిల్లలను ప్రోత్సహించడం కోసం ఎగ్జామ్ కిట్స్ అందజేయమని తనకు సూచించారని, దానితో తాను ఈ ఎగ్జామ్ కిడ్స్ విద్యార్థులకు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముప్పనపల్లి గణేష్, మల్లిపూడి బుజ్జి పదవతరగతి క్లాస్ టీచర్స్ జి.వి.ఎస్.సుబ్రహ్మణ్యం, అరవవిస్సు ఎస్.అమ్మాణాచారి పాల్గొన్నారు.

## సమిష్టిగా కృషి ఫలితంగా
# విజయం సునాయసం అయ్యింది

### - ఆదరించిన పట్టబద్రులు పార్టీ విధేయతకు దక్కిన గౌరవం, గుబ్బల మూర్తి



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** ఉభయగోదావరి జిల్లాలలో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో రాజశేఖర్ దుని పట్టభద్రులు ఆదరించారు. విజయం వరించింది.మంచి మెజారిటీతో కూటమి అభ్యర్థి గెలుపొందారని సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు గుబ్బల మూర్తి అన్నారు. విజ్ఞతతో పట్టభద్రులు ఆలోచించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళుతున్న కూటమి ప్రభుత్వానికి మరో సారి మద్దతు పలికారని టిడిపి జనసేన బిజెపి కార్యకర్తలు అండగా నిలిచి సమిష్టిగా కృషి ఫలి తంగా విజయం సునాయసంగా దక్కిందని అన్నారు. ఇదే పేరాబత్తుల రాజశేఖర్‌కి 10 సంవత్సరాల క్రితం పదవి వరించవలసి ఉంది. కానీ కొన్ని కారణాల వలన ఆరోజు పదవి వరించలేదు. అయినా రాజశేఖర్ నిరాశ చెందక పార్టీకి విధేయుడై తన సేవలు అందించాడని తన సేవలను పార్టీ గుర్తించి ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేశారు. ఎమ్మెల్సీగా ఎన్నికై ఘన విజయం సాధించారని ఆలస్యమైన నిరీక్షణ ఫలించి తగిన గౌరవం లభించింది. పార్టీని నమ్ముకున్న వారికి న్యాయం జరుగు తుందని చంద్రబాబునాయుడు మరోసారి నిరూ పించారనీ గుబ్బల మూర్తి అన్నారు. ఇదే వొరవడి కొన సాగించి ఎప్పుడు ఎన్నికలు జరిగినా సమిష్టి కృషితో ఎన్నికలను సునాయాసంగా ఎదుర్కొంటామని తెలిపారు. ఎమ్మెల్సీగా ఎన్నికైన పేరాబత్తుల రాజశేఖర్‌కి అభినందనలు తెలియజేసారు.

# భీమేశ్వరస్వామి వారి హుండీ ఆదాయం లెక్కింపు



**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** ద్రాక్షారామశ్రీ మాణిక్యాంబా సమేత శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానం ద్రాక్షారామం ఈరోజు దేవస్థానంలో హుండీల లెక్కింపు కార్యక్రమం జరిగినది. 13-12-2024 నుంచి 05-03-2025 వరకు అనగా 83రోజులకు గాను ఆలయ హుండీల ద్వారా ఆదాయం రూ. 27,97,105 రూపాయలు గాను, బంగారం 10 గ్రాములు మరియు అన్నదానం హుండీ ద్వారా 90,186 రూపాయిలు వచ్చినదని దేవస్థాన సహాయ కమిషనర్ అల్లు వెంకట దుర్గా భవాని మీడియాకు తెలియజేసి ఉన్నారు.

ఈ కార్యక్రమంలో మహా శివరాత్రి ప్రత్యేక అధికారులు కాకినాడ ఉప కమిషనర్ డివిల్ వి రమేష్ బాబు,ఎమ్ ఎస్ ఎన్ చారిటీస్ సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వాహణాధికారిణి కే.విజయలక్ష్మి మరియు అర్చకులు సిబ్బంది సేవా సిబ్బంది భక్తులు ముప్పనపల్లి గణేష్, నామ వెంకన్న బాబు, దవులూరి రామకృష్ణ పెంకే సాంబశివరావు, అల్లం రామకృష్ణ, ఆళ్ల బుజ్జి, నవీన్, కర్ర నాగేశ్వరరావు, అద్ధంకి అర్జున్ పాల్గొన్నారు.

## ప్రూమోటెక్ కంపెనీ యాజమాన్యం స్పందించకపోతే
# కార్యకలాపాలు అడ్డుకుంటాం

- ఓడలరేవు గ్రామస్తులను ప్రూమోటెక్ కంపెనీ మోసం చేసింది..
- ఓడలరేవు కూటమి నాయకులు



**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఓడలరేవు ఓఎన్జిసి నిర్మాణ పనుల్లో కాంట్రాక్ట్ సంస్థ అయినా ప్రోమోటెక్ కంపెనీ ఇచ్చిన హామీ నెరవేర్చకుండా ఓడలరేవు గ్రామ ప్రజలను మోసం చేసిందని ఆ గ్రామస్తులు ఆరోపించారు. గ్రామంలో నిరుద్యోగులైన యువకులకు వారి అర్హతలను బట్టి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని మాట ఇచ్చారని, కానీ తీరా ఆ మాట తప్పి మోసానికి పాల్పడ్డారని మండిపడ్డారు. కంపినీ కేవలం 18 మందికి ఉద్యోగాలు ఇచ్చి చేతులు దులుపుకుందని, ఇంకా చాలామంది ఉపాధి ఉద్యోగ అవకాశాలు లేక ఖాళీగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో మిగిలిపోయిన అర్హులైన యువకులకు వారి అర్హతను బట్టి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని లేకపోతే సంస్థ కార్యకలాపాలను స్తంభింప చేస్తామని హెచ్చరించారు. ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకొని తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఓడలరేవు ఓఎన్జీసీ టెర్మినల్ ముందు గ్రామస్తులు నిర్వహిస్తున్న నిరసన బుధవారం నాటికి మూడో రోజుకు చేరింది. సంస్థ తమ డిమాండ్లను గనక అంగీకరించుకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఉద్యమకారులకు మండల టిడిపి అధ్యక్షులు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ దెందుకూరు సత్తిబాబు రాజు, జనసేన నాయకుడు గుర్రం కృష్ణ టెంట్ వద్దకు వచ్చి తమ సంఘీభావం తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో కొల్లు విష్ణుమూర్తి, నాతి లెనిన్ బాబు, కానుమేను రామ్ కుమార్, పాలమూరి వెంకటరెడ్డి, కొల్లు త్రిమూర్తులు, ఇల్లింగి శ్రీను, పెనపోతు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద ఇంజనీరింగ్ విద్యార్థినిలకు
# లాప్టాప్ అందజేసిన సత్యం వాసంశెట్టి ఫౌండేషన్



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురంలోని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా నిరుపేద ఇంజనీరింగ్ విద్యార్థినిలకు లాప్టాప్ ఉచితంగా అందజేశారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం తమ ఫౌండేషన్ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా రామచంద్రపురంకు చెందిన నిరుపేద ఇంజనీరింగ్ విద్యార్థినిలు ఆరంగి సౌమ్య, ఆరంగి శ్రీవల్లి సిస్టర్స్‌కు రూ.1 లక్ష రూపాయల విలువ చేసే లాప్టాప్ ను ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ సత్యం మాట్లాడుతూ పేదరికంలో విద్యార్థులకు తమ ఫౌండేషన్ ద్వారా సహాయ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. పేదరికం ఏ ఒక్క విద్యార్థి చదువుకు ఆటంకం, శాపం కాకూడదనే తన కుమారుడు, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మహోన్నత ఆశయం మేరకు ఫౌండేషన్ స్థాపించి పేద విద్యార్థులకు సహాయం అందిస్తున్నామన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులకు లాప్టాప్ చాలా అవసరమని,ఆర్థిక స్తోమత లేని నిరుపేద విద్యార్థులకు సహాయం చేయడంలో చాలా ఆత్మ సంతృప్తి ఉందన్నారు. చదువును మించిన ఆస్తి మరొకటి లేదని,ప్రతి ఒక్కరు చదువుకుని ఉన్నతంగా స్థిరపడాలనేది తమ లక్ష్యం అన్నారు.పేద కుటుంబంలో పుట్టి,ఆర్థిక స్తోమత లేక, ఉన్నత చదువులు చదవలేక మధ్యలో చదువు ఆపేసి ముందుకు వెళ్లలేని విద్యార్థులకు తమ ఫౌండేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు అందిస్తున్నా మన్నారు. పేదరికం లో ఉన్న తమకు లాప్టాప్ అందించిన సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం ఇరువురు విద్యార్థినిలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రామచంద్రపురం వాహనాల తనిఖీ అధికారికి ప్రజా సన్మానం




**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం వాహన తనిఖీ అధికారి రాపాక రాజేంద్ర ప్రసాద్‌ని బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది మల్లీడి హరినాధ రెడ్డి,పట్టణ ప్రముఖులు శ్రీ చైతన్య కల్చరల్ సొసైటీ ప్రధాన కార్యదర్శి కొమ్మసాని సత్తి రెడ్డి,కే.సురేష్ మరియు పి.వేణు గోపాల్ ఆధ్వర్యంలో నిజాయితో, సేవ దృక్పధంతో వాహన యజమానులకు, డ్రైవర్లకు రాపాక రాజేంద్ర ప్రసాద్ అందిస్తున్న సేవలకు ప్రశాంసించినరు. అనంతరం కొమ్మసాని సత్తి రెడ్డి ఆ మేరకు సన్మాన పత్రము చదివి వినిపించి బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు వాహన యజమానులు, డ్రైవర్లు, కార్యాలయ సిబంది, ఆర్టిఓ ఏజెంట్లు పాల్గొన్నారు.



## గంజాయి కేసులో 8 మంది అరెస్ట్

**- కోరింగ ఎస్సై పి.సత్యనారాయణ వెల్లడి**

**తాళ్ళరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా తాళ్లరేవు మండల పరిధిలోని సీతారామపురంలో గంజాయితో ఎనిమిది మంది పట్టుబడ్డారు. కోరింగ ఎస్సై పి సత్యనారాయణ వివరాల ప్రకారం కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ కు వచ్చిన సమాచారం మండల పరిధిలోని నాని లేఔట్, సీతారామపురంలోని నిర్మాణంలో ఉన్న ఒక ఇంటి వద్ద ఎనిమిది మంది వద్ద సుమారు 5.262 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. కాకినాడ సబ్ డివిజనల్ అధికారి అయిన పాటిల్ దేవరాజ్ మనీష్, కాకినాడ రూరల్ సీఐ చైతన్య కృష్ణ, కోరింగ ఎస్ ఐ పి సత్యనారాయణ ఆధ్వర్యంలో గంజాయితో పట్టుబడ్డ ముద్దాయిలను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై పి సత్యనారాయణ తెలిపారు.



## తాళ్లరేవు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం పంపిణీ

**తాళ్లరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** తాళ్లరేవు మండల పరిధిలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో బుధవారం లయన్స్ ఆర్య జనని ట్రస్ట్ ద్వారా గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పౌష్టికాహార భోజనం అందజేశారు. తాళ్ళరేవు లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో 99 వ బుధవారం లయన్ చిత్తూరు కృష్ణ కుమారుడు లయన్ శివరాం కిషోర్ మరియు కుటుంబ సభ్యుల సహకారంతో గర్భిణీ స్త్రీలకు భోజనం అందజేసినట్లు లయన్స్ క్లబ్ సభ్యులు బిల్లకుర్తి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ ట్రస్ట్ ద్వారా గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారం అందజేసిన కుటుంబ సభ్యులను తాళ్ళరేవు లయన్స్ క్లబ్ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డైరెక్టర్స్, సిహెచ్ సి డాక్టర్లు, సిబ్బంది మరియు లయన్స్ క్లబ్ తాళ్ళరేవు సభ్యులు ఉన్నారు.





# దళితుడుపై అగ్రవర్ణాల దాడి..

**- ఆసుపత్రిలో దళితుడు చికిత్స - కేసులు వెనక్కి తీసుకోపోతే చంపేస్తాం - బాధితుడు మరియు కుటుంబ సభ్యులపై పలుమార్లు దాడి - పరామర్శించిన హ్యూమన్ రైట్స్ టీమ్ - న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తాం**

**బాపట్ల, విశ్వం వాయిస్ న్యూస్ :** బాపట్ల జిల్లా భట్టిపోలు మండలం పెసర్లంక గ్రామంలో యన్నం సురేష్ అనే దళితుడపై అగ్రవర్ణాల వారు దాడి. వివరాలులోకి వెళ్ళితే భట్టిప్రోలు మండలం పెసర్లంక గ్రామానికి చెందిన యన్న సురేష్ సోమవారం సాయంత్రం తన పొలంలో పని ముగించుకుని నీళ్ల మోటార్‌పై కప్పు వేసి వద్దామని మోటార్ వద్దకు వెళ్ళ గా దేవభక్తుని సాంబశివరావు మరియు సాంబశివరావు అనుచరులు కొంతమందితో కలిసి దాడి చేయటం జరిగింది. అయితే పొలంలోకి వచ్చేవంటే చంపేస్తాము అని బెదిరించన వెంటనే సురేష్ నా పొలంలోకి నేను వచ్చాను మీకేంటి అని ప్రశ్నించగా మాల నా కొడకా మాకే ఎదురు చెబుతావా మా పొలాల పక్కన వ్యవసాయం చేసే అంతటివాడివా నువ్వు అని కులం పేరుతో చెప్పుకోలేనటువంటి బూతుమాటలతో దూషించి దాడి చేసి గొంతు నులిమి హత్యా ప్రయత్నం చేసి రాడ్డులతో కొట్టగా త్రివ్ర గాయాలు అయ్యాయి. అయితే మీ కళ్ళు పట్టుకుంటాను నన్ను కొట్టకండి, ఎందుకు నన్ను కొడుతున్నారు అని సురేష్ ఎదురు ప్రశ్నించగా మాపై పెట్టిన కేసులన్నీ తీసేసి జిల్లా పోలీస్ కంప్లైంట్ అథారిటీస్‌లో చేసిన ఫిర్యాదును వెనక్కి తీసుకుని మా కాళ్లు పట్టుకుని,మా పై కేసులు పెట్టడం నాది తప్పు అని చెప్పి అందరిలో క్షమాపణ చెప్పిన తరువాతే పొలంలోకి రానీస్తాము హెచ్చరించారు.లేని పక్షంలో మీ పొలంలో పంట పండించుకునే ప్రసక్తే లేదని,ఒకవేళ కాదు కూడదు అని పొలంలోకి వస్తే నిన్ను చంపడానికైనా మేము సిద్ధం అని,కులం పేరుతో పలు రకాలుగా దూషిస్తూ దాడికి దిగారు. అంతటితో ఆగకుండా పొలంలో ఉన్న కాకర పంటను మరియు పందిరిని ధ్వంసం చెయ్యడం జరిగింది. అయితే బాధితుడు మాట్లాడుతూ ఇప్పటికే నాపై నా కుటుంబ సభ్యులపై అనేకమార్లు దాడులు చేశారని, అయిననూ రెవెన్యూ అధికారులు గానీ,పోలీసు అధికారులు కానీ ఎవరు పట్టించుకోవటం లేదని, నాకు నా కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉంది అని మీడియా ముందు కన్నీటి పర్యంత్రం అయ్యాడు.రక్త గాయమైన యన్న సురేషును రేపల్లె ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స నిమిత్తం చేర్పించారు. విష్యం తెలుసుకొని పరామర్శకు హ్యూమన్ రైట్స్ నాయకులు, వివిధ దళిత సంగాల నాయకులు, అంబేద్కర్ సంఘాల నాయలు హాస్పటల్ కి వచ్చి పరామర్శించారు. సురేష్‌కి న్యాయం జరగకపోతే సురేష్‌కు మద్దతుగా న్యాయపోరాటాలు చేస్తాం అని హెచ్చరిస్తూ సురేష్ కు ధైర్యం చెపుతూ మద్దతు తెలిపారు.

## సేవ్ ద చిల్డ్రన్ ఎడ్యుకేటెడ్ చిల్డ్రన్



**అమలాపురం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భేటీ పడావో భేటీ బచావో పేరిట బుధవారం అమలాపురం వెంకటేశ్వర డిగ్రీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఎన్. ఎస్. ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థినిలు ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా చదువులో రాణించాలని, ప్రేమ వంటి కార్యక్రమాలకు ఫుల్ స్టాప్ పెట్టి మగ వారి వేధింపుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వారికి ఏదైనా ఇబ్బంది కలిగిన సమయంలో తల్లిదండ్రులకు గాని పోలీస్ తదితర అధికారులకు వెంటనే సమాచారం ఇచ్చి రక్షణ పొందాలని కోరారు. ప్రతి విద్యార్థిని లక్ష్యం పెట్టుకుని పెట్టుకున్న లక్ష్యం నెరవేరేల నిరంతర శ్రమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ అధికారిని విజయశ్రీ,కళాశాల కరస్పాండెంట్ కె.వి.ఆర్ నరసింహారావు, ప్రిన్సిపల్ కే మనోహర్., ఏవో సేవారత్న కరాటం ప్రవీణ్, యాలంగి వరప్రసాద్, అమలాపురం ఏరియా ఆసుపత్రి వైద్యురాలు సౌమ్య, శ్రీనివాస్, డాక్టర్ కె హేమ విజిత, కే శ్రావణి దిలీప్, స్నేహిత, వెంకటేష్, శ్రీనివాస్, సంసోన్, శ్రీలక్ష్మి, వాణి, భవాని తదితరులు పాల్గొన్నారు.

## చిరు ధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అన్నానికి బదులుగా చిరు ధాన్యాలను ఆహారంగా తీసుకోవడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని ఐసీడీఎస్ రాయవరం ప్రాజెక్టు సూపర్‌వైజర్ సునీత అన్నారు. రాయవరంలో చిరు ధాన్యాలపై తల్లులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సూపర్‌వైజర్ మాట్లాడుతూ మనిషి జీవనశైలి ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందన్నారు. అనారోగ్యం బారినపడి మందులు వేసుకోవడానికి బదులుగా చిరు ధాన్యాలను ఆహారంగా తీసుకోవడంతో తల్లి, బిడ్డలకు పోషకాలు లభించడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ సరోజిని, అంగన్‌వాడీ కార్యకర్తలు, పలువురు తల్లులు పాల్గొన్నారు.

## ఎక్కువ మందికి ఉపాధి పనులు



**పెద్దాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఎక్కువ మందికి ఉపాధి పనులు కల్పించేందుకు కృషి చేయాలని డ్వామా పీడీ అడపా వెంకటలక్ష్మి ఆదేశించారు. మండలంలోని కట్టమూరులో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను ఆమె పరిశీలించారు. రాయన్న చెరువు ఉపాధి పనులను పరిశీలించి మస్తర్ రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె కూలీలకు కల్పిస్తున్న ఉపాధి పనులు, వారికి వస్తున్న వేతనాలు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె గ్రామంలోని గోకులం పశువుల శాలలను, నిర్మాణంలో ఉన్న సిమెంట్ రోడ్డు పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఉపాధి పనుల్లో కూలీల సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఒ డి.సుధీర్, జెఇ వి.సతీష్, టెక్నికల్ అసిస్టెంట్ కె.శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ కె.వీరబాబు పాల్గొన్నారు.

## మహిళా చట్టాలపై అవగాహన అవసరం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మహిళలు పని/ఉద్యోగం చేసే ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధానికి ఉన్న చట్టాలపై వా రికి పూర్తి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని డీఎల్‌ఎస్‌ఏ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎస్.శ్రీలక్ష్మి, ఎస్పీ డి.నరసింహ కిశోర్ పేర్కొన్నారు. మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పోలీసు కార్యాలయంలో మహిళా చట్టా లపై అవగాహనా సదస్సు నిర్వహించారు. న్యాయ సేవాధికార సంస్థ సేవల గురించి మహిళలకు వివ రించాలని మహి ళా రక్షక్ సిబ్బం దికి సూచించారు. మహిళల రక్షణ కోసం ఉన్న చట్టాలను వారికి వివరించడం, బాధిత మహిళలకు అండగా నిలవడం వంటి బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని ఎస్పీ కిషోర్ అన్నారు. రాష్ట్రంలోను, దేశంలోను ఎన్ని చట్టాలు అమలులో ఉన్నా ఆశించిన స్థాయిలో మహిళలకు ఉపయుక్తం కాకపోవడం ఆవేదన కలిగిస్తోందని పేర్కొన్నారు.

## అనాధ శవానికి దహన సంస్కారాలు చేసి మానవత్వం చాటుకున్న వివేకానంద సేవా సమితి సభ్యులు



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా కరప మండలం సిరిపురం గ్రామానికి చెందిన విశ్వబ్రాహ్మణ కులానికి చెందిన కిర్లంపూడి సూర్యనారాయణ (75) గత కొన్ని రోజుల నుండి యర్రవరం జాతీయ రహదారి దీనస్థితిలో ఉండటంతో వివేకానంద సేవా సమితి అధ్యక్షులు మైరాల నాగేశ్వరరావు వారి బృందంతో కలిసి అతనిని వివరాలు అడిగి తెలుసుకుని, ప్రత్తిపాడు శారదా శారదా వయో వృద్ధాశ్రమంలో చేర్పించారు. అనారోగ్య కారణంగా ఆయనని మంగళవారం రాత్రి వివేకానంద సేవా సమితి సభ్యులు ఏలేశ్వరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆరోగ్యం క్షీణించడంతో సూర్యనారాయణ మృతి చెందారు. విషయం తెలుసుకున్న వివేకానంద సేవాసమితి అధ్యక్షులు మైరాల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అనాధ శవానికి అన్ని తానై దహన సంస్కారాలు చేసి మానవత్వం చాటుకున్నారు. ఈ దహన సంస్కార



కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ వాగు రాజేష్,తొమ్మిదో వార్డ్ టిడిపి ఇంచార్జ్ బుగతా శ్రీను,హెడ్ కానిస్టేబుల్ పాండ్రంకి రామకృష్ణ, రాతికింద సతీష్, అడపా సుబ్రహ్మణ్యం తాపీమేస్త్రి శంకర్, కర్రి రాంబాబు, పెండ్యాల రాజు, స్వీపర్లు అల్లం శివ, బంగారు దుర్గారావు పాల్గొన్నారు.

## 7, 8 తేదీల్లో సిపిఎం సైకిల్ యాత్ర




**తాళ్లరేవు, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రజా సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం చేపట్టనున్న సైకిల్ యాత్రను తాళ్ళరేవు మండ లంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఈనెల 7వ తేదీన ప్రారం భిస్తారని ఆ పార్టీ మండల కన్వీనర్ టేకుమూడి ఈశ్వరరావు వెల్లడించారు. స్థానిక పార్టీ కార్యా లయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చొల్లంగి నుంచి ప్రారంభమయ్యే ఈ యాత్ర రెండు రోజులపాటు మండలంలోవి పలు గ్రామాలలో సాగుతుందన్నారు. ఆయా గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుంటూ రాష్ట్ర నాయకులతో పాటు జిల్లా నాయకులు ముందుకు వెళ్తారని తెలిపారు. మండలంలో అసైన్డ్ భూములు, కంపెనీల కాలుష్యం, స్మశాన భూములు, సాగునీరు, తాగునీటి సమస్యలు ప్రజలు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. సైకిల్ యాత్ర వెళ్లే గ్రామాలలో ప్రజలంతా తమ సమస్యలను నాయకులు దృష్టికి తీసుకురావాలని కోరారు. యాత్రకు సంబంధించి రూట్ మ్యాప్‌ను సిద్ధం చేశామని ఆయన తెలిపారు. ఈ కార్య క్రమాన్ని మండల ప్రజానీకమంతా జయప్రదం చేయాలని ఈశ్వరరావు కోరారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు వల్లు రాజుబాబు, దుప్పి అదృష్టదీపుడు, చల్లా సంతోష్‌కుమార్, నేరేడుమిల్లి త్రిమూర్తులు పాల్గొన్నారు.

## భానుడి భగభగ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** వేసవి పూర్తిగా రాకముందే జిల్లాలో ఎండల తీవ్రత ఒక్కసారిగా పెరిగింది. గడిచిన రెండు వారాలుగా రోజురోజుకు భానుడు భగ భగమంటున్నాడు. ఫిబ్రవరి రెండో వారం నుంచే ఎండల తీవ్రత ప్రారంభమైంది. మార్చినాటికి ఇవి మరింత ముదిరాయి. ఇక ఎలా ఉండబోతోందనే జనం బెంబేలెత్తుతున్నారు. మరో పక్క రాత్రి వేళలో పొద్దుపోయిన తర్వాత చలి తీవ్రత ఎక్కువగా ఉంటుంది. ఈ విచిత్ర వాతావరణంలో జనం ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. వృద్ధులు, చిన్నారులు వివిధ రోగాల బారిన పడుతున్నారు. ఈ ఏడాది ఎండలు ఎక్కువ ఉంటాయనే వాతావరణ హెచ్చ రికలతో మరింత ఆందోళన పెరిగింది. 36 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు జిల్లాలో పగటి ఉష్ణోగ్రతలు 36 డిగ్రీలు దాటి నమోదవుతున్నాయి. మొదటి వారంలోనే పలు ప్రాంతాల్లో 38 డిగ్రీల వరకూ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరో పక్క ఉక్కపోత ప్రజలను కుదురుగా ఉండనీయట్లేదు. జిల్లాలో ఎండల తీవ్రత పెరగడంతో ఎసిలు, కూలర్ల వినియోగం పెరిగింది. చాలా మంది తమ ఇళ్లలో ఉన్న ఎసిలకు సర్వీసింగ్ చేయిస్తున్నారు. వీటితో పాటు కూలర్లు కూడా రిపేరు చేయించుకుంటున్నారు. అలాగే ఎత్తయిన భవనాల్లో ఉండేవాళ్లు కూల్ పేయింట్లను వేసుకునేందుకు సిద్ధం అవుతున్నారు. గ్రామాల్లో కూడా జనం ఇళ్లపైన ఆరుబయట పడుకోవటం ఆరంభించారు. మార్చి చివర నాటికి 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉంది. గత ఏడాది ఇదే సమాయానికి ఇంత ఎండలేదని ఈ సారి భానుడు భగ భగంటున్నాడని ప్రజలు ఆందోళనవ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులు ఉక్కిరి బిక్కిరి ఈ ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో మార్చి 1వ తేదీ నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం అయ్యాయి. దీంతో మధ్యాహ్నం విద్యార్థులు తిరుగు ప్రయాణంలో అవస్థలు పడుతున్నారు. అలాగే ఈ నెల 17 నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. బాగా ఎండల తీవ్రత పెరుగుతున్న సమయంలో పరీక్షలు ప్రారంభం కావటంతో పిల్లలు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. పరీక్షలు ఉదయమే ప్రారంభం అవుతాయి కనుక ఎండ తీవ్రత కొద్దిగా తక్కువ ఉన్నా పరీక్ష ముగిసే సమయానికి మాత్రం ఎండలు అదరగొట్టే అవకాశం ఉంటుంది.

## నూరేళ్ల జన జీవన స్రవంతికి ఇక సెలవు

### - నిద్ర గన్నేరు చెట్టు.



కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్. కోరుకొండ ప్రధాన రహదారిపై ఉన్న నిద్ర గన్నేరు చెట్టుకు నూరు(100) సంవత్సరాల పైబడిన చరిత్ర. రాజమహేంద్రవరం కోరుకొండ ప్రధాన రహదారిపై సువిశాలంగా పెరిగిన నిద్ర గన్నేరు చెట్టు దట్టమైన నీడనిస్తూ, పాదచారులకు వాహనదారులకు ఎండ నుండి రక్షణ ఇచ్చేది. పలు కుటుంబాల జీవనానికి ఆశ్రయం ఇస్తూ పచ్చగా ఆహ్లాదకరంగా ఉండేది. ఎండకి ఎండి, వర్షానికి తడుస్తూ, ప్రజా శ్రేయస్సే పరమావధిగా అందరికీ రక్షణగా నిలుస్తూ, నేడు మోడు బారడంతో అడ్డంగా నరికిన తన తనువును ఎండు చెరుకుగా ఉపయోగపడుతున్నానన్న సంతృప్తితో ప్రజా మమకారాన్ని విడలేక వెళుతున్నానంది.

## ఎమ్మెల్సీ పేరాబత్తుల విజయం కాపునాడు ఆఫీసులో సంబరాలు



రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్: ఉభయగోదావరిజిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం ఎమ్మెల్సీగా ఘనవిజయం సాధించిన సందర్భంగా దేవిచౌక్ లోని కాపునాడు కార్యాలయంలో విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. కార్యవర్గం ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఉభయ గోదావరి జిల్లాల కాపునాడు అధ్యక్షులు గుదే రఘు నరేష్ మాట్లాడుతూ విజ్ఞతతో ఓటు వేసిన పట్టభద్రులు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. కాపునాడు కేంద్రంనాయకత్వం సూచన మేరకు గోదావరి జిల్లాలలోని ప్రతి నియోజకవర్గం లోని కాపునాడు కార్యవర్గ సభ్యులందరూ కష్టపడి ఈ విజయంలో పాలుపంచు కున్నారనితెలియజేశారు.విజయోత్సవ సంబరాల్లో ముమ్మిడి వీరబాబు, కాళ్ల చక్రరావు, దేశినీడి రాంబాబు, విన్నవాసు, దేవకివాడ చక్రపాణి,రుద్ర దుర్గాప్రసాద్, పిల్లా దుర్గాప్రసాద్, పసలపూడి లక్ష్మీనారాయణ,వురింకల సతీష్, ర్యాలీ రామకృష్ణ,రొకం నాగప్రసాద్,పడాల వీర్రాజు, కొంపట్ల రామకృష్ణ,సలాది చిన్ని తదితరులు పాల్గొన్నారు.



### కూటమి ప్రభుత్వంలో 9 నెలల్లో సిటీలో

## ఏం అభివృద్ధి చేసారో చెప్పగలరా



**- భరత్ రామ్ జోలికోస్తే ఊరుకునేది లేదు..**
**- టీడీపీ నాయకులకు బిల్డర్ చిన్నా హెచ్చరిక**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజమహేంద్రవరం నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి, తీర్చిదిద్దిన ఘనత మాజీ ఎంపీ మార్గాని భరత్‌రామ్‌కే దక్కుతుందని, కూటమి అధికారంలోకి వచ్చిన 9 నెలల్లో సిటీలో ఏం అభివృద్ధి చేసారో చెప్పగలరా అని వైసిపి సీనియర్ నాయకుడు బిల్డర్ చిన్నా డిమాండ్ చేసారు. మార్గాని భరత్‌పై విమర్శలు చేసిన టీడీపీ నాయకుడు బుడ్డిగ రాధాపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్గాని భరత్‌ను ప్యారా చూట్ ఎంపీ అని విమర్శిస్తున్నారని, మరి ఎమ్మెల్యేని ఏమనాలని సులిగాలి ఎమ్మెల్యే, తాడు బొంగరం లేని ఎమ్మెల్యేగా సంబోధించాలా అని ప్రశ్నించారు. ఎంపీగా ఢిల్లీలో అడుగుపెట్టి నగరాన్ని తీర్చిదిద్దారని, ఆయన చేసిన అభివృద్ధిని ఇంక ఎవరూ చేయలేరన్నారు. సూపర్ సిక్స్ పేరుతో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, బీజేపీ కలిసి మాయమాటలు, అబద్ధాలు ప్రచారం చేసి వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డిపై పోటీకి వచ్చారని ఎద్దేవా చేసారు. భరత్ రామ్ ప్రజల గుండెల్లో ఉన్నారని, ఇప్పుడు కూడా ఏ వార్డుకి వెళ్లినా మేము మీకే ఓటేసామంటూ మహిళలు రోధిస్తున్నారని దీన్ని బట్టి ఆదిరెడ్డి వాసు ఎమ్మెల్యే ఎలా అయ్యారో అర్థమవుతోంద న్నారు. బుడ్డిగ రాధా మళ్లీ మార్గాని భరత్ రామ్ జోలికోస్తే ఆయన ఇంటి వద్ద ధర్నా చేసేందుకు కూడా సిద్ధంగా ఉన్నామన్నారు. గౌతమీ కో ఆపరేటివ్ సూపర్ బజార్ స్థలం విషయంలో 5 కోట్లు మార్గాని తీసుకున్నారని ఆరోపించారని, దాన్ని నిరూపించగలిగే దమ్ముందా అని ప్రశ్నించారు. మీరు ఏ మాత్రం ముడుపులు తీసుకుని మార్గానిపై బురద జల్లుతున్నారని నిలదీపారు. మోరంపూడి ఫ్లైఓవర్ కట్టిన ఘనత మార్గాని భరత్ దేనని పేర్కొన్నారు. గోదావరిలో పడవ ప్రమాదం జరగడం బాధాకరమని, లంకల్లో పేకాట, కోడిపందాలు జరుగుతుంటే ఏం చేస్తున్నారని నిలదీసారు. సోడదాసి సుందర్ సింగ్ మాట్లాడుతూ కాశీ నవీన్ అన్ని అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని, పేపర్ మిల్లు పరంపర స్కీమ్‌లో అవినీతి జరిగినప్పుడు చిట్టూరి ప్రవీణ్ చౌదరి ఏ పార్టీలో ఉన్నారా తెలియదా అని ప్రశ్నించారు. ఆయన ఎన్నికలకు ఏడాది ముందు వాసు వేధింపులు తట్టుకోలేక వైసిపిలో చేరారని అందుకే ఆయనపై కక్ష సాధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. పేపర్‌మిల్లు కార్మికుల ఉద్యోగాలకు భద్రత కల్పించారని, వారి జీవితాల్ని నాశనం చేయవద్దని కోరారు. సూపర్ సిక్స్ అంటూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలల్లోనూ అందరూ డకౌట్ అయ్యారని విమర్శించారు. సమావేశంలో వైసిపి నాయకులు కొమ్మోజు దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు వృద్ధాప్య పింఛన్లు పంపిణీ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** వాకర్స్ యోగా అండ్ లాఫింగ్ క్లబ్ స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో ఎస్.కె.వి.టి.కళాశాల ఆనందా గార్డెన్స్ లో మహిళా దినోత్సవ కార్యక్రమం, వృద్ధులకు వృద్ధాప్య పింఛన్ల కార్యక్రమం క్లబ్ అధ్యక్షుడు శనపతి సత్తిబాబు అధ్యక్షతన ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మేయరు ఆదిరెడ్డి వీరరాఘవమ్మ,ఈట్ అండ్ ప్లే ఎం.డి. వెలగల పద్మావతి, తూర్పుగోదావరిజిల్లా ఉమెన్స్ పోర్ట్ అధ్యక్షురాలు పోతిరెడ్డి నళిని,ఎ. టి.బాబా, వసుంధర దంపతులను క్లబ్ కార్యదర్శి గుబ్బల గంగాభవాని వేదిక మీదకుఆహ్వానించారు.ముఖ్య అతిథి వీరరాఘవమ్మ మాట్లాడుతూ మహిళలంతా మహిళా చట్టాలను తెలుసుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుతూ ఈ క్లబ్ నిర్విరామంగా ఇటువంటి సేవలు అందించడం గర్వించదగ్గ విషయమని కొనియాడారు.వెలగల పద్మావతి తమ తల్లి పడాల లక్ష్మీ తులసి చేతుల మీదుగా వృద్ధాప్య పింఛన్లు నిమిత్తం రూ.5 వేలు,యేరుకొండ రాధాకుమారి రూ.5 వేలు వృద్ధాప్య పింఛన్లు నిమిత్తం అందచేశారు. బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న కడియపు దుర్గేష్ అనే విద్యార్థికి అయినాపురపు వెంకటలక్ష్మి,చిదంబరరావు దంపతులు విద్య నిమిత్తం రూ.20 వేలు అందచేశారు. వసుంధర,ఎ.టి.బాబా దంపతులు తమ 61 వ వివాహ దినోత్సవం సందర్భంగా వృద్ధులందరికి చీరలు పంపిణీ చేశారు.పి.నాగవేణి తన భర్త కి.శే.పి.వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం వృద్ధులందరికీ మిల్క్ బ్రెడ్‌ను, సూర్యకుమారి, స.ప్రభాకరరావు దంపతులు అల్పాహారాన్ని అందించారు. ముఖ్య అతిధుల చేతుల మీదుగా 80 మంది వృద్ధులకు ఒక్కొక్కరికి రూ.500 చొప్పున రూ.40 వేలు వృద్ధాప్య పింఛన్ల రూపంలో అందించారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన మహిళా మూర్తులందరికీ మహిళా దినోత్సవశుభాకాంక్షలు తెలుపుతూ ముఖ్య అతిథులకు క్లబ్ సభ్యులచే చిరుసన్మానం జరిగింది.ఈ కార్యక్రమంలో భేరి రత్నాంబ, లంకె శ్రీదేవి, రాళ్ళబండి సత్యవాణి, అవనిజ రత్నకుమారి, సూరపురెడ్డి తాతారావు, చెల్లు బోయిన సూర్య నారాయణమూర్తి, రవి రాజకు మార్ (యు.ఎస్.ఎ), అనసూరి వెంకటశ్రీనివాస్, బాబ్జి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం క్లబ్ కార్యదర్శి గుబ్బల గంగాభవాని ఆధ్వర్యంలో జరిగింది.

### పురాతన రామదుర్గం గుడి వరకు

## బి.టి తారు రోడ్డు వేయాలి

### - ఆదివాసి జేఏసీ డిమాండ్

**దేవీపట్నం, విశ్వం వాయిస్ న్యూస్:** నేలకోట గ్రామానికి నుండి పురాతన రామదుర్గం గుడి వరకు బి.టి తారు రోడ్డు వేయాలి అని ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ డిమాండ్ చేశారు. శేఖర్ మాట్లాడుతూ అల్లూరి సీతా రామరాజు జిల్లా, రంపచోడవరం నియోజక వర్గం, దేవీపట్నం మండలం పూడిపల్లి గ్రామపం చాయతీ పరిధిలోని నేలకోట గ్రామానికి సమీపంలో ఉన్న పురాతన రామాలయం రామదుర్గం గుడి వరకు బీటీ తారు రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు.శరభవరం గ్రామ పంచాయతీ పరిధిలోని కమలం పాలెం జంక్షన్ నుండి శరభవరం గ్రామం మీదుగా నేలకోట గ్రామం వరకు రోడ్డు మొత్తం శిథిల వ్యవస్థకు గురవడంతో ఈ రోడ్డుమీద ప్రయాణం చేయాలంటే భక్తులు మరియు ప్రయాణి కులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.కావున 2025 సంవత్సరం ఏప్రిల్ 6 వ,తేదీన శ్రీరామ నవమి సమీపిస్తున్నందున భక్తులకు మరియు ప్రయాణికుల సౌకర్యార్థం భక్తుల



మనోభావాలను దెబ్బ తినకుండా సంబంధిత అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు స్పందించి యుద్ధ ప్రాతిపదికన బీటీ తారు రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఆదివాసి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి, బిజెపి మండల అధ్యక్షుడు కారం రామన్న దొర,ఆదివాసి జేఏసీ మండల కార్యదర్శి యలగాడ నాగేశ్వరరావు,బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కుండ్ల సాయిరాంరెడ్డి,బిజెపి కార్యదర్శి నడిపూడి భాను శంకర్ రెడ్డి,యువ మోర్చ మండల అధ్యక్షుడు నడిపూడి గణపతి రెడ్డి,వల్ల రామీరెడ్డి,వల్లా పోసిరెడ్డి, ముర్ల రమేష్ రెడ్డి,వల్లా లక్ష్మణ్ రెడ్డి,నడిపూడి దుర్గాప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### కృష్ణమాచార్యులు మృతి

## ఆధ్యాత్మికతకు తీరని లోటు




**కోరుకొండ విశ్వం వాయస్ న్యూస్:** ఇరగవరపు కృష్ణమాచార్యులు (65) మృతి కోరుకొండలో ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తీరని లోటని పలువురు భక్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన స్వగృహం వద్ద ఆకస్మికంగా పరమపదించారు.

ఈయన అనునిత్యం కోరుకొండ స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి సేవ, కోదండ రామాలయాల్లో నిత్య పూజలతో ఆధ్యాత్మిక కార్యక్రమాలతో అందరితో భక్తి భావంతో మెలిగేవారు. కోరుకొండ, పశ్చిమ గోనగూడెం, గుమ్మళ్ళదొడ్డి గ్రామాల దేవాలయాల్లో విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించి, నిరక్షరాశు లను సైతం అనర్గళంగా విష్ణు సహస్రనామం, లలిత పారాయణం, తిరుప్పావై, భగవద్గీత వంటి గ్రంథాలను పఠనం చేసే విధంగా మలచడం ఒక్క కృష్ణమాచార్యులకే సాధ్యపడింది. అను నిత్యం సేవా కార్యక్రమాలు తప్ప,మరో ధ్యాస లేని కృష్ణమా చార్యులు పరమ పదించడం పట్ల పలు గ్రామాల ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతికి లోన య్యారు. ఆయన పరమపదించడం పట్ల కోరుకొండ వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా మూసి వేశారు. ఆయనకు భార్య, ఒక కుమారుడు ఉన్నారు.

### కోరుకొండ నరసన్న హుండీ

## ఆదాయం 3.97 లక్షలు- సుబ్బారావు

**- కొబ్బరి,తలనీలాలు,జోళ్ళు భద్రపరచుటకు బహిరంగ వేలం.**





**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** కోరుకొండ స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి హుండీల ఆదాయం 3,97,290 రూపాయలు వచ్చిందని అన్నవరం దేవస్థానం కార్యనిర్వహణ అధికారి వి సుబ్బారావు తెలిపారు. బుధవారం కొండపైన, కింద ఉన్న హుండీలను ఆలయ వంశపారంపర్య ధర్మకర్త ఎస్పి రంగరాజు బట్టర్ ఆధ్వర్యంలో అన్నవరం దేవస్థానం అధికారులు, భక్తులు లెక్కించారు. ఈనెల 10వ తేదీ నుండి జరగనున్న నరసన్న కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా నిర్వహించిన వేలంలో కొబ్బరి చిప్పలు లక్ష 30 వేలు, తలనీలాలు ఆరువేలు, జోళ్ళు భద్రపరుచుటకు 48వేల 500రూపాయలకు వేలంలో పాటదారులు దక్కించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అన్నవరం దేవస్థానం అధికారులు సహాయక కమిషనర్ రామ్మోహన్రావు, సహాయక కార్యనిర్వాహణాధికారి జగ్గారావు, సత్య శ్రీనివాస్, అప్పారావు, రాంజీ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### రాజానగరం నియోజకవర్గం ఊరు వాడ నుంచి

## జనసంద్రంగా తరలి వెళ్తాం

### జనసేన సన్నాహక ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే బత్తుల పిలుపు

సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్: జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ 100% స్ట్రైక్ రేట్ తో ఘనవిజయం సాధించిన తర్వాత జరుపుకునే మొట్టమొదటి జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఈ సంవత్సరం ఓ ఉత్సవం లా జరిపించాలని అధినేత, ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ మరియు పార్టీ పెద్దల నిర్ణ యించారు. అందులో భాగంగా ఆవిర్భావ సభ విజయవంతం కోసం రాజానగరం నియోజవర్గం నుండి శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో నేడు సీతానగరం మండలం జివికె ఫంక్షన్ హాల్ నందు ఘనంగా జనసేన సన్నాహక ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆవిర్భావ సభ విజయవంతం చేయడం పై శ్రేణులకు దశా దిశా నిర్దేశం చేయడం జరిగింది.అనంతరం జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం పోస్టర్ ను జనశ్రేణులతో కలిసి ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆవిష్కరించారు.



### గోవులను అక్రమ రవాణా చేస్తున్న

## వారిపై చర్యలు తీసుకోవాలి

**గోవులను తరలిస్తున్న లారీ యజమానిపై కేసు నమోదు చేయాలి**
**భారత్ శక్తిపీఠం అధ్యక్షులు శ్రీ భారతానంద్ మహారాజ్ డిమాండ్**





**రాజానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** గోవులను అక్రమ రవాణా చేస్తున్న వారిపై వెంటనే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని భారత్ శక్తిపీఠం అధ్యక్షులు, హిందూ మహాసభ దక్షిణ భారత ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ భారతానంద్ మహారాజ్ పేర్కొన్నారు. బుధవారం రాజానగరం పోలీస్ స్టేషన్ వద్ద సాధువుల తో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు . గోమాతను రక్షించాలని, హిందూ ధర్మాన్ని పరిరక్షించాలని నినాదాలు చేశారు. గత నెల 26వ తారీఖున రాజానగరం పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా గూగుల్ తరలిస్తున్న లారీని పోలీసులకు ఒక అప్పగించమని తెలిపారు. ఈ సంఘటన జరిగి పది రోజులు కావస్తున్నప్పటికీ పోలీసులు కేసు నమోదు చేయలేదని అక్రమంగా గోవులు తరలిస్తున్న లారీ యజమాని పై చర్యలు తీసుకోలేదని వివరించారు. అక్రమంగా గోవులు తలుస్తున్న లారీని సీజ్ చేసి, లారీ యజమాని పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటనపై 2 రోజుల్లోగా చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని అన్నారు. బిజెపి ఎంపీ పురందరేశ్వరి ఉన్న నియోజవర్గంలోనే గోవులను అక్రమంగా తరలించడం బాధాకరమని అన్నారు. ఈ సంఘ టనపై చర్యలు తీసుకుపోతే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కలిసి సమస్యను వివరిస్తామని అన్నారు. పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చ రించారు. ఈ సంఘటనవే రాజానగరం సిఐ ఎస్ ప్రసన్న వీరయ్య గౌడ్ ను వివరణ కోరగా గోవుల తరలించిన సంఘటనపై యానిమల్ హస్బంద్రీ శాఖ అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళామని తెలిపారు. వారు ఇచ్చిన నివేదిక ప్రకారం దర్యాప్తు చేసి నిందితులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు

**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్:** కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమెరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(ది పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియారామచంద్రపురం, కే గంగవరం మండలాల ఆధ్వర్యంలో బుధవారం రామచంద్రపురం రిలయన్స్ ట్రెండ్స్ పైన కళ్యాణమండపంలో రామచంద్రపురం మండల అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేశ్వర్లు అధ్యక్షతన వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు జరిగినది.ఈ సదస్సు లో ముఖ్య అతిథులుగా కాకినాడ కు చెందిన రాఘవ ఎమర్జెన్సీ హాస్పిటల్ అధినేత డాక్టర్ నెక్కంటి నగేష్ బాబు,ప్రముఖ కార్డియోలజిస్ట్ డాక్టర్ నెక్కంటి రాఘవ చౌదరి,డాక్టర్ నెక్కంటి ఘాన్సీ, డాక్టర్ తోట కావ్య,డాక్టర్ వల్లూరి లోకేష్ లు హాజరై అధునాతన వైద్య విధానాలపై అవగాహన కల్పించారు.నేడు ఆరోగ్యం పట్ల అవగాహన లేమితో ఆహార నియమాలను పాటించకుండా, మద్యపానం, ధూమపానం వంటి అలవాట్లతో గుండె సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారని అన్నారు. ఏ ఏ




వ్యాధులను ఏవిధంగా గుర్తించాలో వివరించారు. అత్యవసర సమయంలో పీఎంపీలు చేయు ప్రాథమిక చికిత్సల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కోనసీమ జిల్లా కోశాధికారి, రామచంద్రపురం కార్యదర్శి మట్టా వీరబాబు,కే గంగవరం మండల అధ్యక్షులు మేడిశెట్టి రామకృష్ణ,కార్యదర్శి పున్నం రాము, రామచంద్రపురం, కే గంగవరం మండలాల కోశాధికారులు గుబ్బల సత్యనారాయణ, సూదికొండ సుబ్రహ్మణ్యం రెండు మండలాల పిఎంపి సభ్యులు పాల్గొన్నారు.అనంతరం వైద్య నిపుణులను సభ్యులు ఘనంగా సత్కరించిరి.

## సమాజంలో మహిళల పాత్ర, రక్షణ, హక్కుల గురించి విద్యార్థులకు అవగాహన

**జిల్లా పోలీసు ఆద్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు**
**విద్యార్థులకు వ్యాసరచన, పెయింటింగ్,ఉపన్యాసం పోటీలునిర్వహణజి**


**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం (ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే) వారోత్సవాలు - 2025 పురస్కరించుకొని తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు జిల్లాలోని వివిధ స్కూళ్లు, కాలేజీలలో మహిళా విద్యార్థులకు వ్యాసరచన, పెయింటింగ్,ఉపన్యాసం పోటీలు జిల్లా పోలీసు వారు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ అధికారులు మహిళ ల భద్రత ,హక్కులు సాధికారత, మహిళా చట్టాలు, ఫోక్సో యాక్ట్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ వంటి విషయాలపై ఈ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు మహిళా దినోత్సవ ప్రాముఖ్యతను వివరించి, సమాజంలో మహిళల పాత్ర, రక్షణ, హక్కుల గురించి అవగాహన కల్పించడమే ఈ పోటీల ముఖ్య ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు. పోలీస్ శాఖ మహిళల రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఎల్లవేళలా పోలీస్ సిబ్బంది సహాయ, సహకారాలు ఉంటాయని పోలీస్ అధికారులు తెలియజేశారు.

మహిళలు/ చిన్నారులకు అత్యవసర సమయంలో సహాయం కొరకు హెల్ప్‌లైన్ నెంబర్లు. మహిళా రక్షక్ వాట్సప్ నెంబర్: 9493206006. చైల్డ్ హెల్ప్ లైన్:1098. ఉమెన్ హెల్ప్ లైన్:181. పోలీస్ హెల్ప్ లైన్: 112. సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్:1930. నెంబర్లకు కాల్ చేసి పోలీసుల సహాయం పొందాలని తెలియజేశారు.









## పాశాలమ్మ అమ్మవారిని
# దర్శించిన ఎమ్మెల్యే బత్తుల

సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్ తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం కాటవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ పాశాలమ్మ అమ్మవారి ఉత్సవాలలో భాగంగా గ్రామ పెద్దల ప్రత్యేక ఆహ్వానం మేరకు రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ అమ్మవారిని దర్శించి అమ్మ వారి కరుణా కటాక్షాలు ఎల్లప్పుడూ ప్రజలందరిపై ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ, గ్రామ పెద్దలు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ను శాలువాతో సత్కరించి అమ్మవారి ప్రసాదం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐటీడీఏ పీవో ఆదేశాల మేరకు రాజవొమ్మంగి బస్సు షెల్టర్ స్థలాన్ని
# పరిశీలించిన మండల రెవెన్యూ అధికారి ఏ సత్యనారాయణ



**రాజవొమ్మంగి విశ్వం వాయిస్ న్యూస్** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగి మండలం పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న బస్టాండ్ స్థలాన్ని పరిశీలిస్తున్న తహశీల్దార్ అల్లు సత్యనారాయణ తమ సిబ్బందితో కలిసి మంగళవారం పరిశీలించారు జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా ఏడాది క్రితం బస్ షెల్టర్ ను కూల్చివేశారు మరుగుదొడ్లు లేక మహిళలు ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని ముఖ్యంగా మహిళలు చాలా ఇబ్బంది కి గురవుతున్నారని, అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ కట్ట సింహాచలాన్ని మరుగుదొడ్లు నిర్మించాలని ఆదివాసీ నాయకులు కోరారు ఆయన ఆదేశాల మేరకు తహశీల్దార్ ఏ సత్యనారాయణ స్థలాన్ని పరిశీలించారు సంబంధిత నివేదికను అందజేస్తామని తెలిపారు.



## ప్రతిపక్ష హోదా అడిగే అర్హత
# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి లేదు
### కారం సురేష్ బాబు టిడిపి రంపచోడవరం మండల అధ్యక్షులు



**రాజవొమ్మంగి, విశ్వం వాయిస్ న్యూస్ :** పాడేరు చింతూరు డివిజన్ అల్లూరి సీతారామరాజు జిల్లా రంప చోడవరం నియోజకవర్గం రాజ వొమ్మంగి అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ రంపచోడవరం మండలం వైఎస్ఆర్సిపి అనైతిక విధానాల వల్లే రాష్ట్ర ప్రజలు 11 స్థానాలకు పరిమితం చేశారని 11 అనే స్థానానికి విచిత్రమైన పరిణామాలు జరుగుతున్నాయని వైయస్సార్ పార్టీ తరఫున ప్రజా సమస్యల గురించి రాష్ట్ర భవిష్యత్తు గురించి ప్రశ్నించవలసినది మర్చిపోయి ప్రతిపక్ష హోదా గురించి పోరాటం చేయడం చాలా విడ్డూరంగా ఉందని రాష్ట్రంలో 11 స్థానాలకు పరిమితం చేస్తే రాష్ట్రంలో విస్తీర్ణమైన దూరభారాలు కలిగిన రంపచోడవరం నియోజవర్గం 11 మండలాలే అని అదేవిధంగా రంప చోడవరం మండలానికి శాసనసభ ఎన్నికలలో మెజార్టీ స్థానంలో 11 నెంబరే వచ్చిందని శాసనసభలకు 11 అనే సమయంలో లోనకి వెళ్లడం 11 అనే సమయంలో బయటికి వెళ్ళటం చాలా విచిత్రంగా జరుగు తున్నా యని తెలియజేస్తూ ఇప్పటికైనా హోదాలు పక్కనపెట్టి ప్రజలు మీకు ఇచ్చిన అవకాశాలు శాసనసభ సమా వేశాలకు వెళ్లి ప్రజల తరుపున పోరాడాలని జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉమ్మడి ఉభయగోదావరి పశ్చి మగోదావరి జిల్లాలలో పేరా బత్తుల రాజశేఖరం భారీ మెజారిటీగెలుపు రాష్ట్ర సంక్షేమ అభివృద్ధికి విజనరీ నిదర్శనమని ప్రతిపక్ష హోదా అడిగే అర్హత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి లేదని కారం సురేష్ బాబు తెలియజేయడం జరిగింది.

## హలో కూనవరం...చలో పిఠాపురం
# పోస్టర్ ఆవిష్కరణ -జనసేన పార్టీ

**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరిసీతారామరాజు జిల్లా కూనవరం మండలంలో హలో పోలవరం చలో పిఠాపురం పోస్టర్ ఆవిష్కరణ జనసేన పార్టీ రాష్ట్ర పర్యావరణ వేత్త, జనసేనపార్టీ ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్యనారాయణ, పి ఆదినారాయణ గారి చేతుల మీదుగా మండల జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో జరిగినది.జనసేన పార్టీ అవతరించి నేటికీ 11 సంవ త్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకొని, ఎన్నో అవమానాలు ఆటుపోట్లను ఎదుర్కొని రెండు చోట్ల ఓడిపోయి ఉన్న ఒక్క ఎమ్మెల్యే ని కూడా కోల్పోయి మొక్కవోని దీక్షతో అకుంఠిత శ్రమతో రాష్ట్రం జనసేన వైపు చూసేలా చేసి 21/21 100% ఉత్తీర్ణత తో విజయం సాధించి ఈరోజున మూడవ బలమైన పార్టీగా ఆంధ్రప్రదేశ్ లో 12 వ సంవత్సరంలోకి అడుగు పెడుతూ మార్చి 14వ తేదీన జరగబోయే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి అందరూ ఐక్యమై మన నాయకుడు పవన్ కళ్యాణ్ కి తోడుగా నిలబడాలని అందరూ ఐక్యతతో పిఠాపురంలో జరగబోయే సభను విజయవంతం చేయాలని, మండలంలోని టేకుల బోరు గ్రామంలోని జనసేన మండల అధ్యక్షులు దాసరి నరేంద్ర కుమార్ అధ్యక్షతన ఒక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ రాష్ట్ర పర్యావరణ వేత్త, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్యనారాయణ, మరో జనసేన రాష్ట్ర నాయకులు పి ఆదినారాయణ ను రంపచోడవరం నియోజకవర్గ సమన్వ యకర్తలుగా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నియమించడం జరిగింది. ఈ సందర్భంగా బొలిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ జనసేన పార్టీ లో తన మన భేదాలు లేవు, కుల మతాలకు తావు లేదు అన్నారు. అధినేత పవన్కళ్యాణ్ ప్రజలమనిషి, వ్యవస్థల్లో మార్పు రావాలని, పాలన లో మార్పు రావాలని, ప్రజాపాలన జరగాలంటే జనసేన పార్టీ బలోపేతం కావాలని ఆయన అన్నారు. పవన్కళ్యాణ్ దేశ నాయకులు ఆయన దేశం కోసం దేశ శ్రేయస్సు కోసం తన ప్రాణాలను కూడా వెచ్చించడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. పి ఆదినారాయణ మాట్లాడుతూ జనసేన పార్టీ లో పెద్ద, చిన్న



తారతమ్యాలు లేవు, నాయకత్వ లక్షణాలు ఉండి, రాజకీయాల్లోకి సేవ చేయాలనే ఉద్దేశ్యంతో ఉన్న యువత కి జనసేన పార్టీ ఒక ఫ్లాట్ ఫామ్ అని అన్నారు. అటు వంటి యువత ని కనిపెట్టి జనసేన నాయకులుగా తయారు చెయ్యడమే నా భాద్యత అని ఆయన అన్నారు. అంతేకాకుండా అనేక అంశాలు ఆయన చర్చించారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం నియోజకవర్గం పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ కుర్ల రాజశేఖర్ రెడ్డి, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా లీగల్ సెల్ ఉపాధ్యక్షుడు కాకి స్వామి, కూనవరం మండల ప్రెసిడెంట్ దాసరి నరేంద్ర కుమార్, వైస్ ప్రెసిడెంట్ బుడుగుల బద్రి, కూనవరం సర్పంచ్ మల్లంపల్లి హేమంత్, వైస్ ఎంపీపీ బండారు సాంబశివరావు, వీఆర్పురం మండల ప్రెసిడెంట్ ములకలపల్లి సాయి, చింతూరు మండల ప్రెసిడెంట్ మడివి రాజు, మరియు టేకులబోరు, కాచవరం, వెంకటయపాలెం, భీమవరం, కూనవరం,జన సైనికులు వీర మహిళలు రత్నకుమారి, గడ్డం రమణ పాల్గొన్నారు.

# ప్రజా చైతన్య యాత్రలను జయప్రదం చేయండి : సిపిఎం



**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు పూర్తవుతున్న ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీలు నేటి వరకు అమలు చేయలేదని, పైగా ప్రజల పైన విద్యుత్ బారాలు పెరిగాయని, మౌలిక సమస్యలు పరిష్కారం కాలేదని 8 నెలల కూటమి ప్రభుత్వ వైఫల్యాలను తెలియజేస్తూ ప్రజలను చైతన్యం చేసి పోరాటంలో తీసుకొచ్చేదానికి సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈనెల 8 నుండి 17 వరకు గ్రామాల్లో ప్రజా చైతన్య యాత్రలు నిర్వహించడం జరుగుతుందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ అన్నారు. బుధవారం నాడు చింతూరులో మర్లపాటి నాగేశ్వరావు అధ్య క్షతన జరిగిన సిపిఎం జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు అనేక హామీలు ఇచ్చారని, సూపర్ సిక్స్ ల పేరు తోటి రాష్ట్ర ప్రజలందరికీ ప్రయోజ నాలు చేకూరుస్తామని చెప్పి అధికారంలోకి రావడం జరిగిందని అన్నారు. అధికారంలోకి వచ్చి నప్పటినుండి గత ప్రభుత్వం మీద వైఫల్యం ఎత్తిచూపడం తప్ప ఇచ్చిన హామీలు అమలు చేసే దాంట్లో కృషి చేయడం లేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ చార్జీలు విపరీతంగా పెరిగాయని, గ్రామాల్లో త్రాగునీరు రోడ్లు మౌలిక సౌకర్యాల సమస్యలు పెరిగిపోతున్నాయని అన్నారు. పోలవరం నిర్వాసితులకు న్యాయం చేస్తామని చెప్పి గ్రామ సభల పేరుతో కాలం గడపడం తప్ప నిర్వాసితుల సమస్యల పరిష్కారం దిశగా ఆలోచించడం లేదని అన్నారు. నిర్దిష్టంగా గ్రామాలను సర్వే చేసి తక్షణమే పరిహారం ఇచ్చి పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ గ్రామసభలు అయి పోయిన లిస్టులో వచ్చిన గ్రామాల్లోని కొద్దికొద్దిగా ఉన్న సమస్యలు పరిష్కారం చేసి పునరావాసం ప్యాకేజీ చెల్లించాలని అన్నారు. ఎనిమిది నెలలుగా ప్రభుత్వ పాలన లోపాలను ప్రజలకు వివరించి, గ్రామాల సమస్యలు తెలుసు కుంటూ, ప్రజలను చైతన్యం చేసి పోరాటంలో తీసుకురాడానికి ప్రజా చైతన్య యాత్రలు ఈనెల 8 నుండి 17 వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారం మీద దృష్టి పెట్టాలని తెలియజేశారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం రాజులు, పల్లపు వెంకట్, జిల్లా కమిటీ సభ్యులు సీసం సురేష్, పులి సంతోష్, ఐ వి, సోయం చిన్నబాబు, పాయం సీతారామయ్య, బాబు బొర్రయ్య, కాకా అర్జున్ తదితరులు పాల్గొన్నారు

## గిరిజన సంక్షేమ శాఖ
# డిప్యూటీ డైరెక్టర్ గా ఎం. రుక్మండయ్య



**రాజవొమ్మంగి విశ్వం వాయిస్ న్యూస్** పాడేరు చింతూరు డివిజన్ అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం బుధవారం సాయంకాలం రంప చోడవరం గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ వారి కార్యా లయంలో నూతన డిప్యూటీ. డైరెక్టర్గా యం.రుక్మండయ్య పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా యం. రుక్మాంగయ్య మాట్లాడుతూ కృష్ణ, ఎన్టీఆర్ జిల్లాలలో గిరిజన సంక్షేమ శాఖ డిటిడబ్ల్యూఓగా, పార్వతిపురం ఐటీడీఏలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్గా కొంతకాలం పనిచేయడం జరిగిందని అదేవిధంగా రంపచోడవరం ఐటీడీఏలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్గా రాష్ట్ర ప్రభుత్వం నియమించడం జరిగిందని ఆయన తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయ పరిధిలో గల ఆశ్రమ పాఠశాలలు, జిపిఎస్ పాఠశాలల అదేవిధంగా ఉపాధ్యాయుల సమస్యలు, కార్యాలయ అధికారుల సిబ్బంది సమస్యలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిష్కరించడం జరుగుతుందని అదేవిధంగా గిరిజన ప్రాంత విద్య అభివృద్ధికి నా వంతు కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ వారి, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వారి సూచనలు సలహాలు ఎప్పటికప్పుడు పాటించు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండడం జరుగుతుందని ఆయన తెలిపారు. రంపచోడవరం నూతన గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కార్యాలయ సూపర్డెంట్ బి. కిషోర్, సీనియర్ అసిస్టెంట్లు శ్రీనివాసరావు, పి. వెంకటేశ్వరరావు, చక్రధర్, రాజన్న, పి. భీమిరెడ్డి, విల్సన్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు.

## రాజవొమ్మంగి జడ్పీ హైస్కూల్ ఉన్నత పాఠశాలలో
# సామాజిక తనిఖీ చేసిన ఎంఈఓ



**రాజవొమ్మంగి విశ్వం వాయిస్** న్యూస్ అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజనంకు పథకాన్ని తనిఖీ చేసిన ఎంఈఓ సత్యనారాయణ దొర, రికార్డులలో నమోదైన బియ్యం, కోడిగుడ్లు సక్రమంగా ఉన్నాయా లేదా అని పరిశీలించారు. మధ్యాహ్నం భోజనం విద్యార్థులకు పూర్తిస్థాయిలో అందుతుందో లేదో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ, సభ్యులు, చైర్మన్ ఎం.శ్రీనివాస్, విద్యార్థి, విద్యార్థునిల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మూడవ ప్రత్యామ్నాయ రాజకీయ నిర్మాణం
# అత్యవసరంగా భావిద్దాం
### రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ లో చేరండి చట్టసభల పవిత్రతను కాపాడుకుందాం- మేడా శ్రీనివాస్ పిలుపు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** చంద్రబాబు – జగన్ లతో ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ శూన్యం . ఇరువురు బలహీనతలతో ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి అసాధ్యం. ఈ ఇరువురు మోడీ సిట్ అంటే సిట్ , స్టాండ్ అంటే స్టాండ్ అని మరువలేము .. ఎంతో విలువైన సంపద గల ఆంధ్ర రాష్ట్రం నేడు వెల వెల బోవటానికి కారణం ఏమిటి. రెండు కార్పొరేట్ మీడియాల సృష్టితో పాలకులుగా చాలామణి అవుతున్న వారిని గద్దె దింపాలి .. చంద్రబాబు కాకపోతే జగన్ , జగన్ కాకపోతే చంద్రబాబు లు అంటు ఒక కృత్రిమ వైరస్ ను సామాన్యుల మెదడుల్లో చొప్పిస్తున్న కార్పొరేట్ మీడియా మత్తు యువత భవిష్యత్ ను సర్వ నాశనం చేస్తుంది . అప్పులు చేస్తు పథకాలతో ప్రజలను బానిసలుగా చేస్తున్న ప్రస్తుత పాలకులు మనకు వద్దు . ప్రత్యేక వ్యూహంతో సంపదను మీ దరికి చేర్చి మిమ్ములను సంపన్నులుగా చేసే అద్భుత పాలనను మీకు అందిస్తాం .. పక్కాగా శాంతి భద్రతలు అమలుతో మీ బిడ్డల భద్రతకు భరోసా కల్పిస్తాం . మెరుగైన పౌర సేవలు ఖచ్చితమైన ప్రమాణాలతో మీ ముంగిటకు తెస్తాం. మానవ హక్కులకు 100% భరోసా కల్పిస్తాం . ఒకే ఒక్క మార్పుతో కోల్పోతున్న మన ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్ ను కాపాడుకుందాం.. పేదరికం లేని సంపన్న రాష్ట్రంగా చరిత్ర పుటల్లో నిలుద్దాం. మన మార్పే మన భవిష్యత్ కు రక్ష అని మరువకండి.. సామాన్యులు, యువతి, యువకులు, విద్యార్థులు, న్యాయవాదులు, జర్నలిస్టులు, మేధావులు, వ్యాపారాలు, కార్మిక, కర్షకులు, సంపన్నులు ఈ మహోన్నత విప్లవాత్మక ఉద్యమంలో స్వచ్చందంగా భాగస్వాములు కండి. మూడవ ప్రత్యా మ్నాయ రాజకీయ నిర్మాణం ఆంధ్రప్రదేశ్ కు “మరో స్వాతంత్ర్య పోరాట ఉద్యమ” స్ఫూర్తి వంటిది. ఈ ఆంధ్ర రాష్ట్ర ప్రజా ఉద్యమం లో భాగ స్వాములు అయ్యే వారందరు రెండవ “స్వాతంత్ర్య పోరాట ఉద్యమ కారులు” గా చారిత్రిక స్థానాన్ని దక్కించుకుంటాం. మన కోసం, మన బిడ్డల భవిష్యత్ కోసం ఏ బలహీనతలకు తావు లేని ఉద్యమ చైతన్యాన్ని కూడ కట్టుకుందాం. మన మార్పు సామాజిక భద్రతకు నాంది అని మరువకు మిత్రమా .. అత్యంత ఖరీదైన కార్పొరేట్ రాజకీ యాలను తరిమి వేద్దాం. సామాజిక రాజకీయాలను ప్రత్యేక కార్యాచరణ ద్వారా సాధిద్దాం. ఆంధ్రుల సత్తా, ప్రతిష్టను ఢిల్లీ కి చాటు కుందాం.

రండి తరలి రండి .. “రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్” ప్రార్టీని ప్రోతాహిద్దాం .. పేదరికం లేని సంపదను దక్కించు కుందాం ..జై ఆంధ్రప్రదేశ్ ..సేవ్ ఆంధ్రప్రదేశ్ .. మేడా శ్రీనివాస్,రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్..అధ్యక్షులు.

## చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో
# మహిళ సాధికారతపై అవగాహన సదస్సు





**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్థానిక పోలీస్ డిపార్ట్మెంట్ మరియు కళాశాల మహిళా సాధికారత విభాగం సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సునిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రత్న మాణిక్యం, చింతూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ దుర్గా ప్రసాద్, సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ లు ముఖ్య అతిథులుగా విచ్చేసారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ దుర్గా ప్రసాద్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలు చరవాణిలు ద్వారా తమ,తమ సొంత విషయాలను ఇతరులకు పంప డం ద్వారా నేరాలు జరుగుతున్నాయని, సైబర్ నేరాల బారిన పడుతున్నారని,డ్రగ్ మాఫియా నేపథ్య ంలో విద్యార్థులు తమ జీవితాన్ని, భవిష్యత్తును పాడుచేసుకుంటున్నారన్నారు. సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ మాట్లాడుతూ రాత్రి సమయాల్లో స్త్రీలు ప్రయాణాలు చెయ్యటం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని అటువంటి సందర్భాలలో పోలీసులను సంప్రదించాలని కోరారు. ప్రతి మహిళా చరవాణిలో పోలీస్ వారి యాప్ ను అనుసంధానం చేసు కోవాలనీ యాప్ ప్రమాదకరం నుండి కాపాడు కోవడానికి ఉపయో గపడుతుందన్నారు. మహి ళలపై అఘాయిత్యం జరుగుతుందని భావిస్తే వెంటనే 112 నెంబర్కు ఫోన్ చేస్తే రక్షణ కల్పిస్తా రన్నారు. డ్రగ్స్ మత్తులో పడి విద్యార్థులందరూ తమ జీవితాలను, భవిష్యత్తు ను నాశనం చెసుకోవడం మంచిది కాదన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ యం శేఖర్ మాట్లాడుతూ జాతీయ మహిళా సాధికారత పై అవగాహన సదస్సులు నిర్వహిం చడం ద్వారా మహిళా చట్టాలపై అవగాహన కలుగుతుందన్నారు. చింతూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ దుర్గా ప్రసాద్ మరియు చింతూరు సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ చేతులు మీదుగా మహిళా సాధికారతపై జరిగిన వక్తృత్వ పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు ప్రథమ,ద్వితీయ, తృతీ య బహుమతులు అంద జేశారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు జి.వెంకటరావు, డాక్టర్. వై. పద్మ, కె.శకుంతల,కె శ్రీదేవి, కె.శ్రీలక్ష్మి, జి.హారతి, యన్.ర మేష్, నాగమొ హన రావు, రాజబాబు, బి.శ్రీని వాసరావు తదితర అధ్యాపక, అధ్యా పకే తర సిబ్బంది, విద్యార్థినీ విద్యా ర్థులు పాల్గొ న్నారు. మహిళా సాధికారత సమన్వ యకర్త కె.శైలజ వం దన సమ ర్పణతో కార్యక్రమం ముగిసింది.

# అగ్ని ప్రమాద పొగాకు బాధిత రైతులకు పరామర్శించిన ఎమ్మెల్యే బత్తుల
## దగ్ధమైన పొగాకు బ్యారెన్ల ప్రాంతం పరిశీలన

**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పు గోదావరి జిల్లా సీతానగరం మండలం కాటవరం గ్రామంలో ఇటీవల అగ్ని ప్రమాదంలో దగ్ధమైన పొగాకు రైతులను రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బల రామకృష్ణ పరామర్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని బలరామకృష్ణ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కుటుంబ ఆరోగ్య వ్యవస్థలో పీఎంపీ ల పాత్ర కీలకం

**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** కుటుంబ ఆరోగ్య వ్యవస్థ లో పీఎంపీ ల పాత్ర కీలకమని పీఎంపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వీబీటీ రాజు అన్నారు. కాకినాడ హెటల్ ఆర్ఎల్ గ్రాండ్ లో బుధవారం కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(ది పీఎంపీ అసోసియేషన్) కాకినాడ సిటీ, రూరల్, పెదపూడి మండలాల ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు సీహెచ్ ఏడుకొండలు అధ్యక్షతన సర్వసభ్యసమావేశం జరిగింది. ఈ సమావేశంనకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జాతీయ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీబీటీ రాజు మాట్లాడుతూ గ్రామాల్లో కుటుంబం లో ఎవరికి ఏవిధమైన అనారోగ్యం వచ్చిన ముందుగా స్పందించేది పీఎంపీ లేనని, ప్రజలతో మమేకమై సేవలం దిస్తున్న పీఎంపీలు నిబద్ధతతో సేవలందించాలని సూచించారు, జాతీయ ఉపాధ్యక్షులు,రాష్ట్ర అధ్యక్షులు తోరాటి ప్రభాకరరావు మాట్లా డుతూ పీఎంపీలు ఎప్పటికప్పుడు నూతన చికిత్స విధానాలపై అవగాహన పొంది ఉండాలని, తప్పనిసరి గా తమ పరిధిలోనే ప్రాథమిక వైద్యం



అందించాలని సూచించారు. స్థానిక న్యూరోస్టార్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ వైద్య నిపుణులు డాక్టర్ మేకా అశోక్ కుమార్,డాక్టర్ శివ సాయికుమార్, డాక్టర్ సబీరా,డాక్టర్ జీవీఎన్ఆర్బీఆర్ శాస్త్రులు, డాక్టర్ డానీ లు హాజరై మాట్లాడుతూ అధునాతన వైద్య విధానాలపై అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో పీఎంపీలు చేయు ప్రాథమిక వైద్యం గురించి వివరించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుమళ్ళ రాంబాబు, కాకినాడ జిల్లా అధ్యక్షులు కేఎస్ ప్రసాద్,జిల్లా కార్యదర్శి ఎమ్డీ తానీషా,రాష్ట్ర మీడియా కన్వీనర్, తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి పీ దేవానందం,మండల కార్యదర్శి కె శ్రీనివాసరావు, కోశాధికారి ఎన్ రవికుమార్, కాజులూరు మండల అధ్యక్షులు జేవీవీ సూర్య నారాయణ, తాళ్ళరేవు కార్యదర్శి ఎస్కే రహమాన్ షరీఫ్ లతో పాటు పీఎంపీ లు పాల్గొన్నారు. అనంతరం వైద్యులను సభ్యులు సత్కరించారు.

సినీ వాయిస్ CINEMA

# గోల్డెన్ అవర్‌లో మెరిసిన అలయ ఎఫ్



అలయ ఎఫ్ శైలి తక్షణమే దృష్టిని ఆకర్షించింది. జవానీ జానేమన్ (2020)లో ఆమె అరంగేట్రం చేసినప్పటి నుం డి, ఆమె ఫ్యాషన్ ఐకాన్ గా రూపాం తరం చెందింది. ఈ చిత్రానికి గాను అల య ఉత్తమ మహిళా అరంగేట్రం ఫిల్మ్‌ఫేర్ అవార్డును గెలుచు కుంది. ఫ్రెడ్డీ (2022) మరియు శ్రీకాంత్ (2024) చిత్రాలతో ఆమె తెరపై మరియు వెలుపల ప్రేక్షకులను ఆకట్టు కుంటోంది. అలయ ఎఫ్ అనేది కాన్వా స్ లాంటిది. అది అభివృద్ధి చెందుతూనే ఉంటుంది. ఆమె తన చూపులో బోల్డ్‌నెస్‌తో చక్కదనం మిళితం చేస్తుంది. ఒక్కో దుస్తులూ ఒక్కో కథ చెబుతాయి. ఆమె ఏదైనా ఈవెంట్ కు దుస్తులు ధరించినా లేదా సాధారణ విహారయాత్రకు అయినా, అలయ ఎంపికలు ప్రత్యేకంగా ఉంటా యి. ఆమె ప్రయోగాలకు భయపడదు. ఆమె తాజా ప్రాజెక్ట్, శ్రీకాంత్, అలయ రాజ్‌కుమార్ రావు మరియు జ్యోతిక వంటి ప్రతిభా వంతులైన నటులతో కలిసి నటించింది.

ఈ జీవిత చరిత్ర చిత్రం దృష్టి లోపం ఉన్న పారిశ్రామికవేత్త జీవితాన్ని అన్వేషి స్తుంది. బొల్లాంట్ ఇండస్ట్రీస్‌ను స్థాపించిన శ్రీకాంత్ స్ఫూర్తిదాయకమైన ప్రయాణాన్ని ఈ చిత్రం ప్రదర్శిస్తుంది. తన ఇన్‌స్టాగ్రామ్ లో, అలయ తరచుగా తన శైలి యొక్క సంగ్ర హావలోకనాలను పంచుకుం టుంది. ఇటీవల, ఆమె గ్లామర్ టచ్‌తో దుస్తులను ధరించిన చిత్రాన్ని పోస్ట్ చేసింది.

# ఫాలోవర్ల హృదయాలను బంధించిన టీనా దత్తా



టీనా దత్తా తన అద్భుతమైన ఉనికితో ప్రేక్షకులను ఆకట్టు కుంటుంది. ఫోటోగ్రాఫర్‌ల దృష్టిని కూడా మసక బారడం ద్వారా ఆమె దృష్టిని ఆకర్షించడంలో ప్రతిభ ఉంది. ఆమె అందం మరియు అందం అందరి దృష్టిని ఆకర్షించడం ద్వారా ప్రకాశిస్తుంది. టీనా దత్తా భారతీయ టెలివిజన్‌లో సుప్రసిద్ధ నటి. ఉత్తరాన్ అనే జనాదరణ పొందిన ధారావాహికలో ఆమె తన పాత్ర ద్వారా మొదట కీర్తిని పొందింది. ఈ ప్రదర్శన తన నటనా ప్రతిభను ప్రదర్శించి వీక్షకులపై శాశ్వత ముద్ర వేసింది. ఇటీవల, ఆమె తన ప్రత్యేకమైన శైలి మరియు నైపుణ్యంతో సోషల్ మీడియాను మండించింది. టీనా తరచుగా ఇన్‌స్టాగ్రామ్‌లో తన ఫాలోవర్ల హృదయాలను బంధిస్తూ తన ఫ్యాషన్ క్షణాలను పంచుకుంటుంది. హమ్ రహే నా రహే హమ్‌లో టీనా యొక్క మరొక చెప్పుకోదగ్గ ప్రదర్శన. ఈ రొమాంటిక్ డ్రామా ఏప్రిల్ నుండి సెప్టెంబర్ 2023 వరకు ప్రసారం చేయబడింది. ఈ షోలో జై భానుశాలితో పాటు టీనా నటించింది. చాలా మంది అభిమానులు టర్కిష్ సిరీస్ ఇస్తాంబుల్లు గెలిన్ యొక్క అనుసరణను మెచ్చుకున్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో, టీనా తన శక్తివంతమైన వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించే చిత్రాలను పంచుకుంటుంది. ఇటీవల, ఆమె అందమైన ఫారమ్ ఫిట్టింగ్ డ్రెస్ ధరించి కళ్లు చెదిరే చిత్రాన్ని పోస్ట్ చేసింది. ఆమె క్యాప్షన్‌లో ఆమె జీవితం మరియు ఆశయం గురించి ఆలోచనాత్మకమైన కోట్‌ను పంచుకుంది. ఆమె తన ప్రయాణాన్ని జరుపుకుంది మరియు తిరిగి ఆకారంలోకి రావడం గొప్ప అనుభూతిని కలిగి ఉంది.

# పాన్ ఇండియాలో మరో బాహుబలి?



పాన్ ఇండియాలో మరో బాహుబలి దిగుతుందా? మరో భారీ పిరియాడిక్ చిత్రానికి సన్నాహాలు జరుగుతున్నాయా? అంటే అవుననే తెలుస్తోంది. అయితే ఈసారి ఆ ఛాన్స్ తీసుకుంటుంది టాలీవుడ్ కాదు కోలీవుడ్. అవును ఇది అక్షర సత్యం. తల అజిత్ కథానాయకుడిగా కనులు కనులు దోచాయంటే ఫేం దేశింగ్ పెరియసామి ఆ సాహసానికి పూనుకుంటున్నాడు. దేశింగ్ తొలి సినిమాతోనే విమర్శకుల ప్రశంసలందుకున్నాడు. దర్శకుడిగా తనకంటూ ఓ ఇమేజ్‌ని క్రియేట్ చేసుకున్నాడు. దీంతో తదుపరి ప్రాజెక్ట్‌ని ఏకంగా పాన్ ఇండియాలోనే ప్లాన్ చేస్తున్నాడు. ఈ సినిమా బాహుబలి తరహాలో ఉంటుందని సమాచారం. భారీ పిరియాడిక్ యాక్షన్ డ్రామాగా తీర్చిదిద్దుతున్నట్లు కోలీవుడ్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ చర్చల దశలో ఉందని సమాచారం. మొత్తానికి కోలీవుడ్ నుంచి బాహుబలి లాంటి సినిమా దిగడం అన్నది గొప్ప విషయమే. కోలీవుడ్ పాన్ ఇండియా మార్కెట్ కోసం ఎంతగా తపిస్తుందో చెప్పాల్సిన పని లేదు. ఇటీవలే కంగువ సినిమాతో సూర్య ఓ అటెంప్ట్ చేసాడు. కానీ ఆ సినిమా దారుణమైన ఫలితాన్ని అందించింది. అంతకు ముందు తంగలాన్‌తో విక్రమ్ కూడా ఓ ప్రయోగం చేసాడు. అది ఆశించిన ఫలితాన్నివ్వలేదు. లోకేష్ కనగరాజ్, నెల్సన్ దిలీప్ కుమార్ లాంటి స్టార్ మేకర్స్ ప్రయత్నిస్తున్నారుగానీ ఇంతవరకూ వాళ్ల సినిమాలు కూడా 1000 కోట్ల క్లబ్‌లో చేరలేదు. దీంతో కోలీవుడ్‌కి పాన్ ఇండియా మార్కెట్ అన్నది అందని ద్రాక్షగానే మారింది. ఈ నేపథ్యంలో దేశింగ్ బాహుబలి లాంటి కంటెంట్‌ని ఎంచుకోవడం ఆసక్తికరంగా మారింది. అందులో అజిత్ అవ్వడం అన్నది మరో సంచలన విషయం. అజిత్ నిజంగా బాహుబలి లాంటి కటౌట్. ఆ కథకి పక్కాగా సెట్ అయ్యే నటుడు. ఇప్పటివరకూ అతడు పిరియాడిక్ స్టోరీలను టచ్ చేసింది లేదు. మరి దేశింగ్ అటెంప్ట్ ఎంతవరకూ వర్కౌట్ అవుతుందో చూడాలి. ప్రాజెక్ట్ కి సంబంధించిన పూర్తి సమాచారం త్వరలో అధికారికంగా బయటకు రానుంది.

# శ్రేయా ధన్వంతరి ఆకర్షణీయమైన లుక్



శ్రేయా ధన్వంతరి హిందీ చిత్ర పరిశ్రమలో చెప్పుకోదగ్గ ప్రతిభ గల నటి. ఆమె తన ప్రభావ వంతమైన ప్రదర్శనలు మరియు ఆకర్షణీయమైన ఉనికికి ప్రసిద్ధి చెందింది. తన నటనా నైపుణ్యానికి మించి, శ్రేయ కూడా గ్లామరస్ దివా. ఈ నటి సోషల్ మీడియాలో అద్భుతమైన చిత్రాలు మరియు వీడియోలను పంచుకోవడం ద్వారా తన అభిమానులను ఎంగేజ్ చేసింది. ప్రము ఖ వెబ్ సిరీస్ ది ఫ్యామిలీ మ్యాన్‌లో జోయా పాత్రతో శ్రేయ శాశ్వతమైన ముద్ర వేసింది. స్కామ్ 1992వ సిరీస్‌లో ఇన్వెస్టి గేటివ్ జర్న లిస్ట్ సుచేతా దలాల్ పాత్ర పోషించి నందుకు ఆమె విస్తృతమైన ప్రశంసలు అందుకుంది. ప్రస్తుతం, శ్రేయ తన బీచ్‌వేర్‌లో చక్కదనం ప్రసరిస్తూ, తగిన సెలవు తీసుకుంటోంది. వదు లుగా ఉండే జుట్టు మరియు చిరునవ్వుతో ఆమె మెరుస్తున్న ప్రదర్శన, ఆమె అప్రయత్నమైన ఆకర్షణ మరి యు శక్తివంతమైన శక్తిని ప్రతి బింబిస్తుంది. వృత్తిరీత్యా శ్రేయకు తెలుగు సినిమాతో అనుబంధం ఉంది. స్నేహ గీతంలో హీరో యిన్‌గా అరంగేట్రం చేసిన ఆమె జోష్‌లో నాగ చైతన్య స్నేహి తురాలిగా కనిపిం చింది. ఆమె కుటు ంబం తెలుగు మా ట్లాడినప్పటికీ, వా రు ముంబైలో స్థిరపడ్డారు. ఆమె వ్యక్తిత్వానికి ప్రత్యేక మైన సాంస్కృతిక సమ్మేళనాన్ని జోడించారు. ఆమె ప్లాట్‌ఫార మ్‌లలో మెరు స్తూనే ఉన్నందున అభిమానులు ఆమె రాబోయే ప్రాజెక్ట్‌ల కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.




VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com